ప్రజాశక్తి
శుక్రవారం 3 జనవరి 2025
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

హైడ్రోపవర్ ప్లాంట్‌కు అనుమతులిస్తే...

ప్రత్యక్ష ప్రతిఘటన

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు లోకనాథం, అనకాపల్లి జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు

ప్రజాశక్తి- దేవరాపల్లి : అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం చింతలపూడి, నగరంపాలెం ప్రాంతాల్లో అదాని కంపెనీకి చెందిన హైడ్రోపవర్ ప్లాంట్ల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులిస్తే ప్రత్యక్ష ప్రతిఘటన తప్పదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.లోకనాథం, అనకాపల్లి జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న హెచ్చరించారు. చింతలపూడి ప్రాంతంలో హైడ్రోపవర్ ప్లాంటు పనులు చేపట్టుబోతున్న ప్రాంతాన్ని గురువారం వారు పరిశీలించారు. అక్కడ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేవరాపల్లి మండలంలోని రైవాడ, చీడికాడ మండలంలోని కోణాం ప్రాజెక్టులకు వచ్చే శారదా నదిపైనా, చల్లగెడ్డ పైనా, కోణాం ప్రాజెక్టుకు నీరు వచ్చే బోడ్డెరు నది పైనా అదాని కన్ను పడిందన్నారు. ఈ రెండు అత్యంత కీలకమైన జీవ నదులతో పాటు నది పరివాహక ప్రాంతాలుగా ఉండడంతో పాటు దట్టంగా ఉన్న అటవీ ప్రాంతాన్ని అదాని కంపెనీ హైడ్రోపవర్ ప్లాంట్లకు ఎంచుకుందని తెలిపారు. దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చకచకా అనుమతులు ఇచ్చేస్తున్నాయన్నారు. ఈ రెండు రిజర్వాయర్లు అదాని చేతిలోకి వెళ్తే గిరిజనులు, ఆయకట్టు రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు.

చింతలపూడిలో హైడ్రోపవర్ ప్లాంట్ ఏర్పాటు ప్రాంతంలో ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు లోకనాథం, కోటేశ్వరరావు, వెంకన్న తదితరులు

ఇప్పటికే అదానీ కంపెనీకి చెందిన ఏజెంట్లు దేవరాపల్లిలో ఆఫీసుల నిర్మాణం కోసం భూ పరిశీలన చేస్తున్నారని, గిరిజనులు ఎక్కడికక్కడ అడ్డుకొని పంపించేస్తున్నారని తెలిపారు. ప్రాజెక్టులు కిందన ఉన్న ఆయకట్టు రైతులు స్పందించకపోవడం ఆందోళనకు గురిచేస్తుందని తెలిపారు ప్రాజెక్టులు కిందన ఉన్న గ్రామాల ప్రజాప్రతినిధులు రాజకీయాలకతీతంగా రైతులను చైతన్యం చేసి పోరాటానికి సిద్ధం చేయాలని కోరారు.

ఈ ప్రాంతంలో హైడ్రోపవర్ ప్లాంట్ల నిర్మాణం జరిగితే దేవరాపల్లి మండలంలోని వాలాబు పంచాయతీలో సగం గ్రామాలకు, చింతలపూడి పంచాయతీలోని సగం గ్రామాలు, అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలోని సరియా, మాద్రేబు, మాకనాబిల్లి, దాయిర్తి, రేగులపాలెం, తముటు, కుడియా గ్రామాలతో పాటు చీడికాడ మండలంలోని కోనాం, రైవాడ ప్రాజెక్టుకు గల ఆయకట్టు భూముల రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని తెలిపారు. గిరిజనుల జీవనం దెబ్బతినడంతో పాటు వన్య ప్రాణులకు, అటవీ

మిగతా 2లో..

విశాఖ మెట్రోలో కదలిక

ప్రజాశక్తి -గ్రేటర్ విశాఖ బ్యూరో : విశాఖ మెట్రో రైలుపై ప్రభుత్వంలో కదలిక వచ్చింది. ఈ మేరకు గురువారం రాజధానిలో సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష జరిపారు. ఇప్పటికే 76.90 కి.మీ మేర విశాఖ మెట్రో ప్రాజెక్టులు చేపట్టేందుకు డిపిఆర్‌లు ఆమోదించారు. ఈ ప్రాజెక్టులకు నిధుల అంశంపై సచివాలయంలో సమీక్షించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో రాష్ట్రానికి మెట్రో ప్రాజెక్టు ఉందని, ఆ చట్ట ప్రకారమైనా, లేకపోతే 2017 మెట్రో పాలసీ ద్వారానైనా కేంద్ర సాయం చేయాలని కేంద్రంతో సంప్రదింపులు జరపుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు.

డబుల్ డెక్కర్

విశాఖలో చేపట్టే మెట్రో ప్రాజెక్టులో డబుల్ డెక్కర్ విధానం అమలు చేయబోతున్నారు. ఈ విధానంలో కింద రోడ్డు దానిపైన ఫ్లైఓవర్, ఆపైన మెట్రో వస్తుంది. విశాఖలో మొదటి స్టేజ్‌లో చేపట్టే మధురవాడ నుంచి తాటిచెట్లపాలెం వరకు 15 కిలోమీటర్లు, గాజువాక నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ వరకు 4 కిలోమీటర్లు డబుల్ డెక్కర్ మోడల్‌లో మెట్రో నిర్మించనున్నారు. 4 ఏళ్లలో మెట్రో సేవలు అందుబాటులోకి వచ్చేలా పనిచేయాలని సిఎం అధికారులను ఆదేశించారు.

4న చంద్రబాబు విశాఖ రాక

ప్రజాశక్తి-ఎంవిపీ కాలనీ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 4వ తేదీన విశాఖలో పర్యటించనున్నారు. ఆయన పర్యటనలో భాగంగా మధ్యాహ్నం 2:15 గంటలకు జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసం నుంచి బయలుదేరి 2:40 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. విశాఖ ఎయిర్‌పోర్టుకు 3:40 గంటలకు చేరుకుంటారు. అక్కడి నుంచి 4:15 గంటలకు రోడ్డు మార్గంలో బయలుదేరి 4:40 గంటలకు ఆర్‌కె.బీచ్‌లోని నేవీ డే వేడుకల ప్రాంగణానికి చేరుకుంటారు. అక్కడ 6:15 గంటలకు వరకు నేవీ డే కార్యక్రమంలో పాల్గొంటారు. 6:50 గంటలకు విశాఖపట్నం ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరి 7:50 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు.

దంపతుల ఆత్మహత్య
▶ వార్త 3లో..

100 కిలోల గంజాయి పట్టివేత
▶ వార్త 3లో..

ప్రజా కళాకారుడు హష్మి చిరస్మరణీయుడు
▶ వార్త 4లో..

యువతను మభ్యపెడుతున్న ప్రభుత్వం : సిపిఎం
▶ వార్త 6లో..

జ్యోతికి అర్జున అవార్డు

భారత మహిళా అథ్లెట్, విశాఖకు చెందిన పేదింటి క్రీడాకారిణి యర్రాజీ జ్యోతిని అర్జున అవార్డు వరించింది. దీంతో విశాఖపట్నంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. విశాఖపట్నంలో 1999 ఆగస్టు 28న జన్మించిన జ్యోతి 1 నుంచి 10వ తరగతి వరకు విశాఖ సాలిగ్రామపురంలోని పోర్టు స్కూల్లో చదువుకుంది.

ప్రధాన వార్త మెయిన్‌లో....

నేవీ విన్యాసాలు అదుర్స్

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : తూర్పు నావికాదళం ఈ నెల 4వ తేదీన నిర్వహించతలపెట్టిన నేవీ డే వేడుకలను పురస్కరించుకొని గురువారం సాయంత్రం బీచ్ రోడ్డులోని విశ్వప్రియ ఫంక్షన్ హాల్ వేదికగా నేవీ ఆపరేషన్ డెమో ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ నిర్వహించారు. రిహార్సల్స్‌లో తూర్పు నావికాదళానికి చెందిన హాక్ యుద్ధ విమానాలు, చేతక్ హెలికాప్టర్లు, యుద్ధనౌకలు, సబ్ మెరైన్లు పాల్గొన్నాయి.

భద్రతా ఏర్పాట్లు పూర్తి

బీచ్ రోడ్డులో ఈ నెల 4వ తేదీన నిర్వహించే నేవీ డే వేడుకలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, పలువురు కేంద్ర మంత్రులు, నావికా దళ ప్రధాన అధికారులు హాజరు కానున్న తరుణంలో బీచ్ రోడ్ ప్రాంతంలో పోలీస్ పహారా పెంచారు. సుందరీకరణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాలను పలువురు నేవీ

అధికారులతో పాటు విశాఖపట్నం జిల్లా కలెక్టర్, జివిఎంసి కమిషనర్, సమీక్షించారు. ఇప్పటికే పోలీస్ శాఖ ఉన్నతాధికారులు నాలుగో తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు బీచ్ రోడ్‌ను మూసివేస్తున్నామని, ట్రాఫిక్ నిబంధనలు అమల్లో ఉంటాయని ప్రకటించారు.

మొదటి పేజీ తరువాయి..

హైడ్రోపవర్ ప్లాంట్‌కు అనుమతులిస్తే ప్రత్యక్ష ప్రతిఘటన

ప్రాంతానికి నష్టం కలుగు తుందని చెప్పారు. ఇంత నష్టం జరుగుతుందని తెలిసి కూడా పాలక వర్గాలు అదాని కంపెనీకి ప్రాజెక్టులను అడవులను తాకట్టుపెట్టి పబ్బం గడుపు కోవాలని చూస్తున్నాయని విమర్శించారు.

అదాని హైడ్రోపవర్ ప్లాంట్ వల్ల ప్రమాదం తీవ్రంగా ఉంటుందని, ప్రజలు గుర్తించాలని కోరారు. కొంతమంది స్వార్థపరులు మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. ఈ ప్రాంతంలో హైడ్రోపవర్ ప్లాంట్ పనులు జరగాలంటే గిరిజనుల అనుమతి ఉండాలన్నారు. గ్రామసభ, పీసాచట్టం, అటవీ హక్కుల చట్టం, 1/70 చట్టం తదితరాలను ధిక్కరించి ప్రభుత్వం, పారెస్టు అధికారులు అనుమతులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. రిజర్వ్ ఫారెస్టులో అనుమతులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. గిరిజనులు చిన్న పాటి పోడు వ్యవసాయం చేస్తే కేసులు పెట్టే ప్రభుత్వం అడవులను నాశనం చేసే కంపెనీకి తాకట్టు పెడాతారా? అని ప్రశ్నించారు. నరేంద్ర మోడీ విశాఖ పర్యటన సందర్భంగా హైడ్రోపవర్ ప్లాంట్లకు వ్యతిరేంగా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బిటి.దొర, ఎం.ఎర్రునాయుడు, జె.ఈశ్వరరావు, దాయిరి శ్రీను, వెంకటేష్, జగన్నాథం, శ్రీను, అధికసంఖ్యలో గిరిజనులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎబి.బర్ధన్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : అల్లిపురం సిపిఐ కార్యాలయంలో ఎబి.బర్ధన్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఎబి.బర్ధన్ చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్‌జె.అచ్యుతరావు తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. నీతి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం ఎబి బర్ధన్ అని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ, ఎఐటియుసి నాయకులు కె.సత్యనారాయణ, ఆర్.శ్రీనివాసరావు, ఎం.మన్మధరావు, పి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

గాజువాక : పెద గంట్యాడ పోతిన సన్యాసిరావు భవన్‌లో సిపిఐ జాతీయ సమితి పూర్వ ప్రధాన కార్యదర్శి ఎబి. బర్ధన్ 9వ వర్ధంతిని పురస్కరించుకుని చిత్రపటానికి సిపిఐ కార్యకర్తలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నేత కె.అచ్యుతరావు అధ్యక్షతన జరిగిన వర్ధంతిలో సిపిఐ గాజువాక నియోజకవర్గ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ పల్లేటి పోలయ్య, జి. ఆనంద్, కె. అచ్యుతరావు, కె.పోతయ్య, అప్పారి విష్ణుమూర్తి, పి.దుర్గారావు, వై. దేముళ్లుపాల్గొన్నారు

IN THE HONOURABLE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM
I.A.No 205/2023 IN I.A No 203/2023 in O.S.No 71/2014
Between:
Smt Makena Ramalaxmi Petitioner/Plaintiff
And:
Smt. Senamneti Aruna and others. Respondents/Defendants
To
THE PROPOSED 17 TO 19 RESPONDENTS
1. Smt Senamneti Sarala Kumari W/o Jagadeesh Babu, Hindu, aged about 46 Years, Resident of C/o M.Narasimha Patrudu, Near Ravindrabharathi School, Near NSTL. Butchirajupalem Post, NAD Kotha Road, Visakhapatnam District
2. Miss Senamneti Sai Satya Divya D/o Jagadeesh Babu, W/o M. Vinay, Hindu, aged about 28 Years,Resident of Flat No 201, 2nd Floor, Lakshmi Rama Apartments, H.M.T., Swarnapuri, Miyapur, Hyderabad-500 049.
3. Miss Senamneti Sai Deepa D/o Jagadeesh Babu, Hindu, aged about 26 Years, Resident of C/o M.Narasimha Patrudu, Near Ravindrabharathi School, Near NSTL, Butchirajupalem Post, NAD Kotha Road, Visakhapatnam District.
Please take notice that the above named Petitioner/plaintiff filed the above L.A. to implead you as 17th to 19th Respondents in the above petition bearing 1.A.No 203/2023 as legal heirs of the deceased 9th Respondent i.e., Sri Senamneti Jagadeesh Babu, who died during the pendency of the above petition. The said Petition stands posted on **21 day of JANUARY 2025 at 10.30 A.M.** for your appearance. On that date you to appear in person or through an advocate before the said Honourable Court at 10.30 A.M., failing which the matter will be heard and determined in your absence as exparte as per law.
BODDU SATYANARAYANA, BODDU KARTHIK, ADVOCATES, VIZIANAGARAM.
Phone: 9492019394. 08922-222646.

విశాఖ పోర్టు, ఆర్‌విఎన్‌ఎల్ మధ్య ఒప్పందం

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్, విశాఖపట్నం పోర్టు మధ్య రూ.300 కోట్ల విలువైన ప్రాజెక్ట్‌కు సంబంధించి గురువారం ఎంఒయు జరిగింది. పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు సమక్షంలో పోర్టు, ఆర్‌విఎన్‌ఎల్ ప్రతినిధులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. సరుకు రవాణాకు సంబంధించి ట్రాఫిక్ నిర్వహణలో సమగ్ర పరిష్కారానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. పోర్టు, నగరాన్ని కలిపే కూడళ్ల సమీపంలో రోడ్డు, రైలు రవాణాకు అవరోధాలను తొలగించేలా, వాహనాలు ఎటువంటి ఆటంకం లేకుండా పోర్టులోకి ప్రవేశించడం, నిష్క్రమించడానికి వీలుగా ఈ ప్రాజెక్ట్‌కు రూప కల్పన చేశారు. ఒప్పందంలో భాగంగా సీ-హార్స్ జంక్షన్ నుంచి డాక్ ఏరియా వరకు ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించనున్నారు. ప్రస్తుతం ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న 11 లెవెల్ క్రాసింగ్‌లను తొలగించి, సరుకు రవాణాను సాఫీగా కొనసాగించడానికి వీలుగా నిర్మించనున్నారు. ఈ వంతెన పొడవు 3.341 కిలోమీటర్ల రోడ్డు వెడల్పు రెండు లైన్‌లకు 7 మీటర్లు, మూడు లైన్లకు 10.5 మీటర్లు చొప్పున ఉండనుంది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేశ్ కుమార్ దూబే, పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న పోర్టు, రైల్వే అధికారులు

'గాలిలో దీపంలా మహిళా భద్రత'

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : రాష్ట్రంలోని మహిళల భద్రత గాలిలో దీపంలా ఉందని వైసిపి మహిళా విభాగం అధ్యక్షులు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆరోపించారు. మద్దిలపాలెంలోని వైసిపి కార్యాలయంలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ, కూటమి పాలనలో ఆడపిల్లల తల్లిదండ్రులు వణికిపోతున్నారన్నారు. ఇంట్లోనూ, బయట, స్కూళ్లకు, ఉద్యోగాలకు పంపాలన్నా భయపడుతున్నారని ఆరోపించారు. డిజిపి చెప్పిన వివరాల ప్రకారం గతం కంటే ఈ ఏడాది నేరాల రేటు పెరిగిందన్నారు. రోజుకు 50 నుంచి 60 మంది మహిళలపై దాడుల కేసులు నమోదవుతున్నాయని పేర్కొన్నారు. హిందూపురంలో ఇంట్లో ఉన్న అత్తాకోడళ్లపై అత్యాచారాలు జరిగాయని, స్కూల్‌కు వెళ్లిన విద్యార్థినిని పెట్రోల్ పోసి హతమార్చిన ఘటన, మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రాతినిధ్యం వహిస్తున్న పాడేరు సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన హాస్టల్ విద్యార్థినిపై ఇటీవల అత్యాచారం జరిగాయని గుర్తుచేశారు. హాస్టల్ విద్యార్థినికి కూడా రక్షణ లేకపోతే రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సొంత జిల్లాల్లో కూడా మహిళలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయని తెలిపారు. వాటిని అరికట్టడంలో అధికార యంత్రాంగం విఫలమైందని ఆరోపించారు.

నేడు విశాఖలో ఇన్‌ఛార్జి మంత్రి డోలా పర్యటన

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి శుక్రవారం పర్యటించనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన ఖరారైంది. శుక్రవారం ఉదయం ఉత్తరాంధ్ర జిల్లాల సోషల్ వెల్ఫేర్ డీడీలు, ఎస్‌సి కార్పొరేషన్ ఈడీతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టరేట్‌లో అధికారులు, కూటమి నేతలతో ఈ నెల 8న ప్రధాని మోడీ విశాఖ పర్యటన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహిస్తారు.

10న ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : అల్లిపురం వెంకటేశ్వర మెట్టపై శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 10వ తేదీన ముక్కోటి ఏకాదశి వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జివి.రమాబాయి తెలిపారు. ఆ రోజు తెల్లవారుజామున ఒంటి గంట నుంచి ఆరాధన, నివేదన, స్వామి వారి ఉత్సవ మూర్తులకు ఆలయ ప్రాంగణంలో పల్లకీసేవ తదితరాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

'బుట్ట బొమ్మ'ను సందర్శించిన ప్రణవ్‌గోపాల్

ప్రజాశక్తి-ఎంవిపి.కాలనీ : మద్దిలపాలెంలోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయం ఎదురుగా ఇటీవల ప్రారంభించిన బొమ్మన వారి బుట్టబొమ్మ షోరూమ్‌ను విఎంఆర్‌డిఎ చైర్మన్ ప్రణవ్ గోపాల్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చేనేత వస్త్రాలకు ఆదరణ కల్పిస్తూ వ్యాపారం కొనసాగిస్తున్న బొమ్మన సంస్థ బుట్ట బొమ్మ పేరిట శారీ స్టోర్‌ను మద్దిలపాలెంలో ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. మహిళలు మెచ్చే విభిన్న డిజైన్లతో కూడిన వస్త్రాలు బుట్ట బొమ్మ శారీ స్టోర్‌లో అందుబాటు ధరల్లో లభ్యమవుతున్నా యని తెలిపారు. చేనేత రంగంపై ఆధారపడిన వారిని ప్రోత్సహించాలనే ఆశయంతో బొమ్మన కుటుంబం సుదీర్ఘ కాలంగా వస్త్ర వ్యాపారం చేస్తూ విశేషంగా ప్రజాదరణ పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మన అధినేత బొమ్మన సత్యరాజ్ కుమార్, బొమ్మన సునీత, బొమ్మన మణిరాజ్, బొమ్మన యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యాంధ్రప్రదేశ్‌గా ఎపి : వాసుపల్లి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జగన్మోహన్‌రెడ్డి హయాంలో విద్యాంధ్రప్రదేశ్‌గా ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను నేడు కూటమి ప్రభుత్వం మద్యాధ్రప్రదేశ్‌గా తయారు చేశారని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆరోపించారు. ఆశీలుమెట్ట కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకుని వైసిపి శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత మేనిఫెస్టోను టిడిపి వెబ్ సైట్ నుంచి తొలగిస్తే, నేడు మేనిఫెస్టోను చంద్రబాబు తన మెమొరీ నుంచి తీసేసాడని దుయ్యబట్టారు. అబద్దాలాడి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కూటమి ప్రభుత్వం, సూపర్ సిక్స్‌ను గాలికి వదిలేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో కంటే 80 శాతం మద్యం, 40 శాతం బీర్ల విక్రయాలు అధికంగా జరిగాయన్నారు. సిఎం సొంత నియోజకవర్గం కుప్పంలోనూ గంజాయి సాగు విచ్చలవిడిగా ఉందని ఆరోపించారు. మత్స్యకారులను చిన్న చూపు చూసే వైఖరిని చంద్రబాబు మార్చుకోవాలన్నారు. 7 నెలల పాలన కాస్త ప్రజలను ఏడిపించే పాలనగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట పద్మావతి, అమ్మాజి, నాయకులు పీతల వాసు, దశమంతులు మాణిక్యాలరావు, చిన్ని, దొడ్డి బాపు ఆనంద్, అలుపన కనక రెడ్డి, భీశెట్టి ప్రసాద్, ముజీబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.1554/2023
Between:
Sri Varre Vasudevudu ...Plaintiff
And
Sri Marisarla Satish Kumar ...Defendant
SUMMONS
To**The Defendant:**
Sri Marisarla Satish Kumar, S/o.Marisarla Annam Naidu, Hindu, aged 40 years, R/at D.No.3-195, 2nd Floor, 5th lane, Old Dairy Farm, Adarsh Nagar, Visakhapatnam
Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **20-01-2025** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **20-01-2025** at **10:30 A.M** in the above Court, failing which the suit will be heard and determined in your absence.
(By Order of the Hon'ble Court)
P. SUBBA REDDY
B.CH. RAJESH THADI
N. PUSHPASREE
Advocates, Visakhapatnam
Cell : 7386239666

IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S.360/2023
Between:
State Bank of India, SARW, RACPC-1, A.O: Balaji Nagar, Siripuram Jn., Visakhapatnam, Rep. by its Manager (Recovery) ...Plaintiff
And
Sri Godavari Rameswara Venkataramana ...Defendant
SUMMONS
To, **The Defendant:**
Sri Godavari Rameswara Venkataramana, S/o. G. Sriram Murthy, Hindu, aged 47 years, Working as Library Assistant, Department of Library, R/at D.No.49-23-17/1, Lalitha Nagar, Akkayyapalem, Visakhapatnam-16
Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of personal loan amount and with subsequent interest and costs, other reliefs and the matter stands posted to **24-01-2025** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **24-01-2025** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.
(By Order of the Hon'ble Court)
BEVARA (K) DEEPTHI SREE, Advocate
#48-5-52, Sri Nagar, Visakhapatnam.

IN THE HONOURABLE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM
I.A.No 208/2023 IN O.S.No 71/2014
Between
Smt Makena Ramalaxmi Petitioner/Plaintiff
And
Smt Senamneti Aruna and others Raspondents/Defendants
To
THE PROPOSED 17 TO 19 DEFENDANTS
1. Smt. Senamneti Sarala Kumari W/o Jagadeesh Babu, Hinds, aged aboss 46 Years. Resident of C/o M.Narasimha Patrudu, Near Ravindrabharathi School, Near NSTL Butchirajupalem Post, NAD Kotha Road, Visakhapatnam District.
2. Miss Senamneti Sai Satya Divya D/o Jagadeesh Babu, W/o M.Vinay, Hinds, aged about 28 Years, Resident of Flat No 201, 2nd Floor, Lakshmi Rama Apartments, H.M.T. Swarnapuri, Miyapur, Hyderabad-500 049.
3. Miss Senamneti Sai Deepa D/o Jagadeesh Babu, Hindu, aged about 26 Years. Resident of C/o M.Narasimha Patrudu, Near Ravindrabharathi School, Near NSTL, Botchirajupalem Post, NAD Kotha Road, Visakhapatnam District.
Please take notice that the above named Petitioner/plaintiff filed the above LA. to implead you as 17 to 19 defendants in the above suit as legal heirs of the deceased 9 defendant Le, Sri Senamneti Jagadeesh Babu, who died during the pendency of the above suit. The said Petition stands posted on **21 day of JANUARY 2025 at 10.30 A.M.** for your appearance. On that date you to appear in person or through an advocate before the said Honourable Court at 10.30 A.M., failing which the matter will be heard and determined in your absence as exparte as per law.
BODDU SATYANARAYANA. BODDU KARTHIK, ADVOCATES, VIZIANAGARAM.
Phone : 9492019394. 08922-222646.

అభివృద్ధిలో భీమిలి వెనుకబాటు!

⏩ అవసరమైన ప్రణాళికలు రూపొందించండి : ఎమ్మెల్యే గంటా

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంటా

ప్రజాశక్తి -భీమునిపట్నం : అతి పురాతనం, ఎంతో ప్రాశస్త్యం కలిగిన భీమిలి పట్టణం ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వాపోయారు. జివిఎంసి పరిధిలో పర్యాటక, ఐటి ప్రాంతంగా, గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుకు చేరువలో ఉన్న భీమిలి సముద్ర తీర ప్రాంత సమగ్రాభివృద్ధికి ప్రణాళికలను చేపట్టాలని కోరారు. గురువారం భీమిలి జోనల్ కార్యాలయంలో 1,2,8జోన్‌లో అభివృద్ధిపై జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో సంబంధిత వార్డుల కార్పొరేటర్లు, జోనల్ కమిషనర్లు, వివిధ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా 1, 2 జోన్‌ల పరిధిలో రోడ్లు, కాలువలు, వీధిలైట్లు పార్కులు, శ్మశాన వాటికలు, తాగునీటి సరఫరా, సామాజిక భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, లేఅవుట్ ఓపెన్ స్పేస్‌లు మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధి తదితర విషయాలపై సంబంధిత ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు మాట్లాడుతూ, భీమిలి ప్రాంతంలో 2014-19 మధ్యలో మాత్రమే అభివృద్ధి జరిగిందని, తర్వాత పట్టించుకునే దిక్కే లేదన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్ల విస్తరణ, అభివృద్ధికి గతంలో చేసిన ప్రతిపాదనలు నేటికీ కార్య రూపం దాల్చలేదన్నారు. భీమిలి, తగరపువలస రోడ్ల విస్తరణలో ఎక్కువ మందికి నష్టం జరగకుండా చూడాలన్నారు. ఇళ్లు, దుకాణాలు కోల్పోయిన వారికి మెరుగైన నష్టపరిహారం అందుతుందన్నారు.

వార్డు పరిధిలోని ఐదు పంచాయతీలు జివిఎంసిలో విలీనం నేపథ్యంలో ఆస్తి, నీటి పన్ను పెంచకుండా కొంతకాలం వెసులుబాటు కల్పించామన్నారు. త్వరలో విలీనం కానున్న భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాలకు కూడా ఇది వర్తిస్తుందన్నారు. తాగునీరు, వీధిదీపాలు, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలని జెడ్‌సిలను ఆదేశించారు.

అనంతరం జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు విజన్ 2047 నగరాభివృద్ధికి సరిపోయేలా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. భీమిలితో అరకొరగా ఉన్న తాగునీటి సరఫరా పూర్తిస్థాయిలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. వార్డు కార్పొరేటర్లు ప్రజా ప్రతినిధులు సూచనల మేరకు పలు అభివృద్ధి పనులకు ఇప్పటికే రూ.24 కోట్లు మంజూరు చేశామన్నారు. 130 కిలోమీటర్ల అండర్ గ్రౌండ్ కేబుల్ వేస్తున్నామన్నారు

సమీక్ష సమావేశంలో జనసేన ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్, కార్పొరేటర్లు గంటా అప్పల కొండ, దౌలపల్లి కొండబాబు, మొల్లి హేమలత, పిల్లా మంగమ్మ, లొడగల అప్పారావు, పిసిని వరాహనర్సింహం, గాడు చిన్నికుమారి లక్ష్మి, పిల్లా మంగమ్మ, అదనపు కమిషనర్ ఆర్.సోమనారాయణ, ప్రధాన ఇంజనీర్ పి.శివప్రసాదరాజు, జోనల్ కమిషనర్లు, పి.ప్రసన్నవాణి, ఎంవిడి. ఫణిరామ్, హేమవతి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, యుసిడి పీడీ. పిఎం.సత్యవేణి, డిసిఆర్ ఎస్.శ్రీనివాస్. ఎస్ఇ శాంసన్ రాజు, ఇఇలు ఏడుకొండలు, రత్నాకర్ రెడ్డి, శ్రీధర్, శాంతిరాజ్, డిసిపి హరిదాస్, ఎసిపిలు రామకృష్ణ, తిరుపతిరావు ఆయావార్డుల కూటమి పార్టీల అధ్యక్షులు పాల్గొన్నారు.

కోతకు గురైన బీచ్ పరిశీలన

ఇటీవల కురిసిన వర్షాలకు కోతకు గురైన బీచ్ ప్రాంతాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ డాక్టర్ సంపత్‌కుమార్ పరిశీలించారు. బీచ్ కోత నివారణ చర్యలపై చర్చించారు.

నేరాలు ఘోరాలు

దంపతుల ఆత్మహత్య

- ఆర్థిక ఇబ్బందులే కారణమా?

ప్రజాశక్తి- పెందుర్తి : జివిఎంసి 94వ వార్డు కృష్ణ రాయపురం, బాలాజీనగర్‌లో గురువారం తెల్లవారుజామున దంపతుల ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఎస్ఐ ఆసిరి తాత తెలిపిన వివరాలివి.

ఒక ప్రైవేటు మెడికల్ స్టోర్‌లో పనిచేస్తున్న డబ్బీరు సంతోష్ (36), ఉషశ్రీ (27) దంపతులు స్థానికంగా నివాసముంటున్నారు. వీరికి ఆరేళ్ల క్రితం వివాహమైంది. పిల్లలు లేరు. కారణాలు తెలియనప్పటికీ, బుధవారం రాత్రి వారు నివాసముంటున్న ఇంట్లోనే ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. గురువారం ఉదయం గమనించిన స్థానికులు 112 ఫోను చేసి పోలీసులకు సమాచారమివ్వడంతో సంఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతికి గల కారణాలపై ఆరా తీశారు. విషయం తెలుసుకుని అక్కడకు చేరిన గాజువాకకు చెందిన మృతుల బంధువులను పోలీసులు విచారించారు.

వీరి మరణానికి ఆర్థిక ఇబ్బందులే కారణమని భావిస్తున్నారు. లేకుంటే ఆరేళ్ల క్రితం పెళ్లయినప్పటికీ పిల్లలు లేకపోవడంతో మనస్తాపానికి గురై ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారా? అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దంపతుల ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది.

110 కిలోల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి-ఎస్.రాయవరం: మండలంలోని అడ్డురోడ్డులో 110 కిలోల గంజాయి పట్టుకున్నట్లు సిఐ లొడ్డు రామకృష్ణ తెలిపారు. పక్కా సమాచారం మేరకు అడ్డురోడ్డులోని వేంకటేశ్వర లాడ్జి వెనుక లేఅవుట్‌లో అనుమానాస్పదంగా కారు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు, ఇన్‌ఛార్జి ఎస్ఐ ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు వెళ్లి తనిఖీలు చేపట్టారు. కారులో 110 కిలోల గంజాయితోపాటు, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రెండు సెల్‌ఫోన్లు, రూ.300నగదు, కారును స్వాధీనం చేసుకున్నారు. .నిందితులపై కేసు నమోదు చేశామన్నారు.

నెలరోజుల్లో రేవళ్లపాలెం టిడిఆర్‌లు

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి ఆరోవార్డు పరిధిలో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న రేవళ్లపాలెం టిడిఆర్‌లనునెలరోజుల్లో అందజేస్తామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. గురువారం జివిఎంసి కమిషనర్ సంపత్ కుమార్‌తో కలిసి రేవళ్లపాలెంలో పర్యటించారు. 2014-19 మధ్యలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు హైవే నుంచి బక్కన్నపాలెం వెళ్లే మెయిన్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టామన్నారు. అప్పట్లో పెండింగ్‌లో ఉన్న విస్తరణ పనులు, నిర్వాసితులకు ఇవ్వాల్సిన టిడిఆర్‌ను గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. విస్తరణలో తొలగించిన ఇళ్ల వ్యర్థాలను కూడా తొలగించనంత దుర్మార్గంగా వ్యవహరించారని దుయ్యబట్టారు. టిడిఆర్‌లు తక్షణమే అందజేసి, ఇచ్చిన హామీ మేరకు సమస్య పరిష్కరిస్తానన్నారు .హైదారాబాద్‌లోని గచ్చిబౌలి, మాదాపూర్ తరహాలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడ ప్రాంతంలో ప్రణాళిక ప్రకారం మౌలిక సౌకర్యాలు కల్పించకపోతే మురికివాడలు తయారవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. పర్యటనలో జివిఎంసి కమిషనర్ సంపత్ కుమార్, కార్పొరేటర్లు మొల్లి హేమలత, లొడగల అప్పారావు, పిల్లా మంగమ్మ, పంచకర్ల సందీప్, పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, గరే గుర్నాథ్, శాఖరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

భారతీయ కళారూపాల సంరక్షణ అవసరం

ప్రజాశక్తి- మధురవాడ : ఆధునిక ప్రపంచంలో భారతదేశ సంపన్న, సాంస్కృతిక వారసత్వం, విభిన్న సంప్రదాయాలు ప్రమాదంలో ఉన్నాయని అమెరికన్ రచయిత, నర్తకి, పండితురాలు డాక్టర్ రొక్సాన్న కామయాని గుప్త ఆందోళనను వ్యక్తం చేశారు. గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఫైన్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో "ఆధునిక భారతీయ కళలు,సాంప్రదాయాల పరిరక్షణ' అంశంపై సమావేశంలో మాట్లాడుతూ భారతీయ కళారూపాలలో తత్వశాస్త్రం, యోగా అంతర్లీనంగా ఉన్నాయన్నారు. దేశ సాంస్కతిక సారాన్ని పరిరక్షించే భారతీయ సాంప్రదాయ కళారూపాలు భారతదేశ గొప్పదనాన్ని విశ్వవేదికపై చాటే రాయబారులుగా పనిచేశాయన్నారు. భారతీయ నత్యరూపాలు ప్రజల ఆలోచనాశక్తిని ప్రతిబింబిస్తూ, శారీరక ఆరోగ్యం, మానసిక శ్రేయస్సును ప్రోత్సహించడంలో ప్రత్యేకంగా నిలుస్తున్నాయన్నారు. వేదకాలం నుంచి భారతదేశ సంస్కతిలో అంతర్భాగంగా ఉన్న వివిధ కళారూపాలు బ్రిటీషర్ల పాలనలో సహితం చెక్కుచెదరలేదన్నారు. అమెరికా సహ ప్రపంచంలోని ఎందరినో ఆకర్షించాయన్నారు. బ్రిటీషర్ల ఆంక్షలు సైతం భారతీయ కట్టు,బొట్లు, సంస్కృతిని ప్రభావితం చేయలేకపోయాయన్నారు. సంగీత నాటక అకాడమీ వంటి సంస్థల కారణంగా భారతీయ కళలు ఇప్పటికీ ప్రాభవాన్ని కోల్పోకుండా నిలిచి ఉన్నాయన్నారు.

భారతీయ కళారూపాల పరిరక్షణలో యువత ఆసక్తి కోల్పోతున్నారని, డబ్బు సంపాదనపైనే ప్రాధాన్యత పెరిగిపోతోంద ఆందోళన వ్యక్తం చేశారు. పాశ్చాత్య దేశాల్లో వారిచ్చే సంపద కోసం భారతీయ యువత అర్థరాత్రిపూట కూడా ఉద్యోగం చేయడాన్ని ఎత్తి చూపారు. సాంప్రదాయ భారతీయ సినిమాలు ఆధునిక సినిమాల మధ్య తేడాను వివరించి, ఇటీవల వస్తున్న కొన్ని సినిమాలలో నేరస్తులను హీరోలుగా చూపడం సమాజంపై దుష్ప్రభావాన్ని చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజ విలువలపై ప్రభావం చూపగల కళారూపాలుగా సినిమాలను పరిగణించాలన్నారు.

భారతీయ కళలపై విద్యార్థులు అవగాహనతో పాటు అభిరుచి, ఆసక్తిని పెంచుకుని, వాటిని నేర్చుకోవడం ద్వారా దేశ సంప్రదాయాలను కాపాడాలని డాక్టర్ గుప్త సూచించారు.

గీతం ఫైన్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.మాల్యద అధ్యక్షత వహించిన సమావేశంలో విద్యార్థి వ్యవహారాల విభాగం డీన్ ప్రొఫెసర్ బాలకుమార్, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్

డాక్టర్ గుప్తను అభినందిస్తున్న గీతం ప్రతినిధులు

ఇంజినీరింగ్, ఫార్మశీ విద్యార్థులకు రీసెర్చ్ పార్కులు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి- మాధవధార: రాష్ట్రంలో ఇంజనీరింగ్, ఫార్మసీ విద్యార్థులకు రీసెర్చ్ పార్కులు ఏర్పాటు చేయాలని ఎపిసిసి జనరల్ సెక్రటరీ మూల వెంకటరావు సూచించారు. శాస్త్ర సాంకేతిక, పరిశోధన రంగాల్లో నైపుణ్యాల సాధనకు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చెందడానికి, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా రూపొందడానికి ఇంజనీరింగ్,ఫార్మసీ విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా రీసెర్చి పార్కులను ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసి నిర్వహించాలన్నారు. వైద్యవిద్యలో రెండేళ్ల క్లాస్‌రూం పాఠాలు తర్వాత, వైద్యకళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రిలో రోగుల సేవల్లో ప్రత్యక్షంగా పాల్గొనడం, వైద్యనిపుణులు, సీనియర్లు నుంచి ప్రాక్టికల్‌గా వైద్యవిద్యకు సంబంధించిన నైపుణ్యం పొందేలా కరిక్యులమ్ అమలవుతోందన్నారు. దీంతో వైద్య విద్య పూర్తయిన తర్వాత ఉద్యోగాలు రాకున్నా, చదువకునే సమయంలో గడించిన అనుభవంతో క్లినిక్‌లు, ప్రయివేటు ప్రాక్టీస్‌లు నడుపుకునే సత్తాను సాధిస్తారన్నారు.

అదే తరహాలో ఇంజినీరింగ్, ఫార్మసీ విద్యార్థులకు చదువుకునే సమయంలో జీవననైపుణ్యాలను సాధించేలా రీసెర్చి పార్కులు వంటిని నెలకొల్పాలని, తద్వారా విద్యా దశకు, ఉద్యోగ దశకు మధ్య అంతరాలు తగ్గుతాయన్నారు. ఉద్యోగం, ఉపాధి కోసం ఎదురుచూడకుండా స్వయంఉపాధితోనైనా జీవనం సాగించేలా ఇంజనీరింగ్, ఫార్మశీ విద్యార్థులను తీర్చిదిద్దే చర్యలపై ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపి రీసెర్చి పార్కులు ఏర్పాటు అంశాన్ని పరిశీలించి, కార్యరూపంలోకి తేవాలని మూల వెంకటరావు కోరారు.

బడుగుల విద్యా భవిష్యత్‌తో ఆడుకోవద్దు

ప్రజాశక్తి- సీతమ్మధార : తెలుగు భాషా వికాసం ముసుగులో బడుగుల విద్యా భవిష్యత్తును నాశనం చేయొద్దని విదసం ఐక్యవేదిక రాష్ట్ర సమితి కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు అన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో ఆంగ్లమాధ్యమం ఆపేస్తే ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు అంగీకరించబోరని హెచ్చరించారు.

విదసం ఆధ్వర్యంలో దళిత సంఘాల సమావేశంలో మాట్లాడుతూ, ఇటీవలి ప్రపంచ తెలుగు మహాసభల తీర్మానాలు, చర్చల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం రద్దు చేయాలని ప్రస్తావన వచ్చిన నేపథ్యంలో ఆయా తీర్మానాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవద్దని, ఇంగ్లీష్ మీడియం కొనసాగించాలని డిమాండ్ చేశారు.

దళితులు అగ్రభాగాన అండగా నిలిచి కూటమి ప్రభుత్వానికి విజయం అందించారని, అటువంటి బడుగుల పిల్లలకు ఇంగ్లీష్‌మీడియం విద్యను దూరం చేయొద్దన్నారు. తెలుగు మహాసభల్లో ఇంగ్లీష్ మీడియంపై విషం కక్కిన వారి పిల్లలు ఎక్కడ చదువుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధానన్యాయమూర్తి ఎన్‌వి రమణ వంటి వారు ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం వద్దనడం సముచితం కాదన్నారు. ఇంగ్లీష్ మీడియం రద్దుతో తెలుగు భాష పరిరక్షణ సాధ్యం కాదన్నారు

తెలుగు భాషా వికాసం కోసం ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో అన్ని విభాగాల్లో తెలుగును ప్రధాన సబ్జెక్టుగా చేర్చాలని. ప్రభుత్వ ఉత్తర్వులు, కోర్టు తీర్పులు, పోలీసుల ఎఫ్ఐఆర్‌లు, ఛార్జిషీటులు తెలుగులోనే రావాలన్నారు.. తెలుగు కవులు, కళాకారులకు ఉద్యోగాల్లో ప్రత్యేక కోటా, వారికి ప్రత్యేక పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సోడదాసి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాజి ఓంకార్, బూల భాస్కరరావు, గొల్లమాల అప్పారావు, వి.దుర్గారావు, మూర మహేష్, కస్తూరి వెంకటరావు, రవి సంతోష్, రవి శేఖర్ పాల్గొన్నారు.

వేములవలస ఆర్‌బికెలోకి మండల వ్యవసాయ శాఖ కార్యాలయం

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండల వ్యవసాయ కార్యాలయాన్ని వేములవలస రైతుభరోసా కేంద్రంలోకి తాత్కాలికంగా మార్పుచేసినట్లు మండల వ్యవసాయాధికారి సిహెచ్.సంధ్యారత్నప్రభ తెలిపారు. శిథిలావస్థ ఉన్న భవనం మరమ్మతులు చేపట్టనున్న నేపథ్యంలో ఈ మార్పు చేశామని, మరమ్మతులు పూర్తయిన వెంటనే మరలా మండల కాంప్లెక్స్‌లోని పాత కార్యాలయంలోకి మారనున్నట్లు తెలిపారు.

ప్రతి అక్షరం-ప్రజల పక్షం
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
అనుభవం కలిగిన
సబ్ ఎడిటర్
కావలెను
ప్రజాశక్తి కార్యాలయం
ప్లాట్ నెం.3, జి.బ్లాక్, ఆటోనగర్, ఇండస్ట్రియల్ పార్క్,
వడ్లపూడి, ఎం.వి.వి.అపార్ట్‌మెంట్ ప్రక్కన
విశాఖపట్నం-530046
ఫోన్ : 9491570765

ప్రజా కళాకారుడు హష్మి చిరస్మరణీయుడు

హష్మీ వర్ధంతి సభలో మాట్లాడుతున్నఆర్‌కెఎస్‌వి. కుమార్

వర్ధంతి వేళ కళారూపాల నీరాజనం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : కళారూపాలు, వీధి నాటకాల ద్వారా కార్మికుల, కష్టజీవుల సమస్యలను ఎలుగెత్తి చాటుతూ, వాటికి పరిష్కారాలను చూపుతూ ప్రదర్శనలను రూపొందించిన ప్రజా కళాకారుడు, ప్రయోక్త, సఫ్దర్ హష్మీ చిరస్మరణీయుడని సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ కొనియాడారు. గురువారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ప్రజానాట్యమండలి విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హష్మీ వర్ధంతి సందర్భంగా కళారూపాల నీరాజనం నిర్వహించారు. పాటలు, వీధి నాటికలు,నృత్యాలు ప్రదర్శించారు. ముందుగా హష్మీ చిత్రపటానికి విశాఖ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి కుమార్, ప్రజానాట్యమండలి జిల్లా గౌరవ అధ్యక్షుడు దండు నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్మికులు, కష్టజీవుల హక్కుల సాధనకు కోసం పాలకవర్గాలు ప్రజలపై వేస్తున్న భారాలకు వ్యతిరేకంగా హష్మీ అనేక వీధి నాటికలు, కళారూపాలు తయారుచేసి ప్రజల మధ్య నిత్యం ప్రదర్శించి, ప్రజా చైతన్యానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా అధిక ధరలు, కరెంటు చార్జీలు భారాలు, ప్లాస్టిక్ అనర్ధాలు, పర్యావరణ పరిరక్షణ, ఆహార భద్రతపై ప్రదర్శించిన నాటికలు ప్రేక్షకులను ఆలోచింపజేశాయి, ప్రజానాట్యమండలి గేయాలు ప్రేక్షకులను అలరించాయి. ప్రజానాట్యమండలి శాఖ జిల్లా కార్యదర్శి ఎం.చంటి, ఉపాధ్యక్షులు జి.స్టాలిన్, సహాయ కార్యదర్శి మౌలాలి, ఎన్.వి రమణ,డేవిడ్ రాజు, శివజ్యోతి, పుష్పమి, బాలు చైతన్య, వెంకటరమణ,ఇమంది ఈశ్వరరావు, పాల్గొన్నారు.

మధురవాడ : వీధి నాటకం ద్వారా ప్రజలను పోరాట ఆయుధంగా మలిచిన గొప్ప కళాకారుడు, రచయిత, సఫ్దర్ హష్మీ అని ఐద్వా జిల్లా అధ్యక్షులు పి.పద్మ అన్నారు. గురువారం హష్మీ 36వ వర్ధంతి సందర్భంగా కొమ్మాది సిఐటియు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి బాధ్యులు కె.సుజాత, డి.శైలు, సిఐటియు జోన్ అధ్యక్షులు డి.కొండమ్మ, ఐద్వా కార్యదర్శి బి భారతి, కె. కుమారి, కార్యకర్తలు ఎల్ పద్మ, బి లక్ష్మి, టికె. శారద పాల్గొన్నారు.

కరాస: ప్రజా కళాకారుడు, ప్రజా కళ రూపాల సృష్టికర్త, వీధి నాటిక వైతాళికుడు సఫ్దర్ హష్మి 36వ వర్ధంతిని ప్రజానాట్య ప్రజానాట్యమండలి నగర కార్యాలయం

హష్మికి నివాళులర్పిస్తున్న అరుణ్‌జీ ,తదితరులు

నివాళులర్పిస్తున్న స్టీల్ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు

ఎన్ఎడి హష్మి భవనంలో గురువారం నిర్వహించారు. ప్రజానాట్యమండలి సీనియర్ కళాకారులు అరుణ్‌జీ, సిఐటియు నాయకులు భానుమూర్తి హష్మికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో కంచరపాలెం డివిజన్ నాయకులు విజయ, మహేంద్ర, తెలుగు రమణ, ఎం నాగేశ్వరరావు, జెవివి నాయకులు శేషగిరి, మహిళా సంఘం నాయకులు సుమిత్ర పాల్గొన్నారు.

ఉక్కునగరం : ప్రజానాట్యమండలి కళాకారుడు సఫ్దర్ హష్మీ 36వ వర్ధంతిని స్టీల్‌ప్లాంట్‌లో జరిగింది. సీనియర్ కళాకారుడు, స్టీల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు వైటి.దాస్, గౌరవ అధ్యక్షులు జె.అయోధ్యరాం, కార్యదర్శి యు.రామస్వామి తదితరులు పాల్గొని హష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హష్మి గొప్పతనాన్ని కొనియాడారు. స్టీల్‌ప్లాంట్ పోరాటంలో కళాకారులు పాటలు, నృత్యరూపకాలు, లఘునాటికల ద్వారా చైతన్యపరుస్తున్నా రన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకుడు శ్రీనివాసరాజు, బి.అప్పారావు, ప్రజానాట్య మండలి జిల్లా సహాయ కార్యదర్శి కె.సత్యనారాయణ, స్టీల్ ప్రజానాట్యమండలి కార్యదర్శి కృష్ణార్జున, యు. వెంకట రావు, వై. రామారావు పాల్గొన్నారు.

సుధారాణి మరణం తీరని లోటు

సుధారాణి (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి- మాధవధార : కంచరపాలెం జోన్ మహిళా సంఘం కార్యకర్త, సిపిఎం సభ్యురాలు సుధారాణి(50) మరణం పార్టీకి, మహిళా లోకానికి తీరనిలోటని పలువురు అభిప్రాయపడ్డారు. రెడ్డి కంచరపాలెంలో నివాసముంటూ 20ఏళ్లగా ఐద్వా, సిపిఎం కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనే సుధారాణి, రెండు నెలల క్రితం అనారోగ్యంతో క్రితం హైదరాబాద్‌లోకి కొడుకు వద్దకు వెళ్లారు. డిసెంబర్ 31న హఠాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందారు. మృతదేహాన్ని బుధవారం సాయంత్రం కంచరపాలెం తీసుకొచ్చారు. సుధారాణి పార్థివదేహంపై సిపిఎం జెండాను కప్పిన తర్వాత పలువురు పార్టీనేతలు, మహిళా సంఘాల ప్రతినిధులు నివాళు లర్పించారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. 2006లో భూపోరాటంలో పాల్గొన్న సుధారాణి, రెడ్డి కంచరపాలెంలో స్థానిక సమస్యలపై పని చేశారు. నివాళు లర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.పద్మ, జోన్ కార్యదర్శి బొట్ట ఈశ్వరమ్మ, పార్టీ నాయకులు ఎస్. సోమేశ్వరరావు, పి .వెంకటరావు, ఒ.అప్పారావు, ఐద్వా నాయకులు ఎం.సుజాత, కె.అనురాధ, ఓ.విజయ, ఎం. కళ్యాణి, వై. సత్యవతి, ఎం.లక్ష్మి ఉన్నారు.

చైతన్య కాలేజీ కేలండర్ ఆవిష్కరణ

కేలండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా దంపతులు

ప్రజాశక్తి-గాజువాక : గాజువాక చైతన్య మహిళా డిగ్రీ, పిజి కళాశాల రూపొందించి కేలండర్‌ను గురువారం గాజువాకలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ప్రొఫెసర్ లావణ్య దంపతులు ఆవిష్కరించారు. కేలండర్‌ను అద్భుతంగా రూపొందించారని కాలేజీ యాజమాన్యాన్ని ప్రశంసించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ చంద్రమహాలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం ఎయు విసి ఆచార్య శశిభూషణరావు, రిజిస్ట్రార్ ధనుంజయరావులను కలిసిన కాలేజీ యాజమాన్యం, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

డిఇఒను కలిసిన జిప్సా ప్రతినిధులు

ప్రజాశక్తి -గాజువాక : జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ ప్రేమకుమార్‌ను గురువారం ఆయన కార్యాలయంలో జిప్సా నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ పాఠశాలల్లోని విద్యార్థులందరికీ ఆపార్ వెంటనే చేయించాలన్నారు. ఈ నెలలో జరగబోయే 'ప్రధానమంత్రి పరీక్ష పే చర్చ' కార్యక్రమంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొనేలా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్స్ చేయించాలని సూచించారు. కార్యక్రమంలో జిప్సా గౌరవాధ్యక్షులు పి భాస్కరరావు, అధ్యక్షుడు బి. శ్రీనివాసరావు, కార్యదర్శి ఎస్ షణ్ముఖరావు, కోశాధికారి ఎం.బాబురావు, సలహాదారు పి మురళీసుందరరావు, ఉపాధ్యక్షులు ఎం.. సత్యనారాయణ, బి చంద్రమౌళి, మాధవరావు పాల్గొన్నారు.

కెవిపిఎస్ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -మధురవాడ : ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యంగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం పోరాడుతుందని కెవిపిఎస్ మధురవాడ జోన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.పైడితల్లి, జీ కిరణ్ అన్నారు. గురువారం కెవిపిఎస్ నూతన సంవత్సర కేలండర్‌ను సంఘం కార్యకర్తలతో కలిసి నగర కార్యదర్శి ఎంవి ప్రసాద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్యకర్తలు డి.అప్పలరాజు, ఎస్.ప్రసాద్, సి హెచ్. శేషుబాబు. బి రాంబాబు, కె కొండమ్మ. పి జాన్ పాల్గొన్నారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

మల్కాపురం నిరసనలో మాట్లాడుతున్న రమణ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను తక్షణం మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ గురువారం సంతోష్‌నగర్, ఆంథోనీనగర్ ప్రాంతాలలో సిపిఎం ఆధ్వర్యాన పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వై.రాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు కె.నరసింగరావు, సిఐటియు జగదాంబ జోన్ ప్రధాన కార్యదర్శి కెవిపి చంద్రమౌళి, మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.చంద్రశేఖర్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ములగాడ : పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తన పదవికి రాజీనామా చేయాలని, భారతజాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గురువారం జివిఎంసి 59వ వార్డు శ్రీహరిపురం వాకింగ్ పార్కు వద్ద సిపిఎం మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యంలో అమిత్ షా వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. సిపిఎం మల్కాపురం జోన్ నాయకులు కె.రమణ, కుల వ్యవస్థ వ్యతిరేక పోరాట సంఘం కార్యదర్శి కె.పెంటారావు, సిపిఎం జోన్ నాయకులు ఆర్ లక్ష్మణమూర్తి, కార్యకర్తలు బి రాంబాబు, ధనాల రాము, బి సూరిబాబు, గంగులు, శ్రీను, కృష్ణారావు, తిరుపతిరావు, గొల్ల బాబు, లక్ష్మీ, సింహాచలం పాల్గొన్నారు.

శిల్పారామంలో అఖిల భారత క్రాఫ్ట్ మేళా

16 వరకు నిర్వహణ : వివిధ రాష్ట్రాలకు చెందిన వంద స్టాళ్ల ఏర్పాటు

ప్రజాశక్తి -మధురవాడ : మధురవాడ శిల్పారామంలో అఖిల భారత చేనేత వస్త్ర ప్రదర్శన, విక్రయాలు గురువారం స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ గురువారం నుంచి ఈనెల 16వ తేదీ వరకు మేళా కొనసాగుతుందని. మేళాలో ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన చేతి వృత్తికళాకారులు రూపొందించిన వస్తువులతో వంద దుకాణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చేతి వృత్తి కళాకారుల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి మేళాలు ఏర్పాటు చేస్తున్నాయన్నారు. శిల్పారామం పరిపాలన అధికారి విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ భారత ప్రభుత్వ చేనేత అభివృద్ధి కమిషన్ , సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ శిల్పారామం సొసైటీ రాష్ట్రస్థాయి చేనేత వస్త్ర ప్రదర్శన నిర్వహిస్తోందన్నారు. చేతి వృత్తి కళాకారులు, కొనుగోలుదారులకు మధ్య ఎలాంటి దళారీతనం లేకుండా నేరుగా విక్రయాలు చేపట్టడం, బహిరంగ మార్కెట్ కంటే చౌకగా చేనేత వస్త్రాలను కొనుగోలుదారులకు అందించడమే మేళా ఉద్దేశ్యమన్నారు. కార్యక్రమంలో గ్రేటర్ 5,7, 8 వార్డుల కార్పొరేటర్లు మొల్లి హేమలత, పిల్లా మంగమ్మ వెంకటరావు, లొడగల అప్పారావు టిడిపి, జనసేన కూటమి నాయకులు పంచకర్ల సందీప్, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, నాగోతి సత్యనారాయణ, కెవిఆర్, గరే గుర్నాథం, నాగోతి నరసింహనాయుడు, పోతిన అనురాధ పాల్గొన్నారు

మేళా ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గంటా

పార్కు అభివృద్ధికి శంకుస్థాపన

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 10వ వార్డు వివేకానందనగర్‌లోని పార్కును రూ.30లక్షల జివిఎంసి నిధులతో ఆధునికీకరణ, అభివృద్ధి పనులకు గురువారం స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కార్పొరేటర్ రామలక్ష్మితో కలిసి శంకుస్థాపన చేశారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి మాట్లాడుతూ వార్డు పరిధిలోని కొండవాలు రక్షణగోడలు, ఇతర ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు రూ.2.50కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి మాట్లాడుతూ వార్డు అభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారంలో గడచిన ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. కార్యక్రమంలో జివియంసి వర్క్స్ ఎఇఇ వెంకటరావు, వార్డు టిడిపి, జనసేన, బిజెపి అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, బండి రాజా రమేష్, దొంతల రమణ పాల్గొన్నారు.

రక్షణగోడ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

గాజువాక : జివిఎంసి 65 వ వార్డు భానోజీ కాలనీ కొండవాలులో ఇటీవల భారీ వర్షాలకు నేలమట్టమైన రక్షణగోడ పునర్నిర్మాణానికి వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు గురువారం భూమి పూజ చేశారు. కూటమి నేతలతో కలిసి ఆ ప్రాంతంలో పర్యటించారు. వర్షాలు కురిసినప్పుడల్లా బిక్కుబిక్కుమంటూ జీవనంతోపాటు అక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సహకారంతో వారికి అవసరమైన సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు.

పాఠశాల యాజమాన్య కమిటీలకు శిక్షణ

ప్రజాశక్తి- పద్మనాభం.: పద్మనాభం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులకు వారి విధులు, బాధ్యతలపై ఒకరోజు శిక్షణ తరగతులు గురువారం నిర్వహించారు. శిక్షణ తరగతులను ప్రారంభించిన ఎంఇఒలు పి.రమణ, బాబూలాల్ మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధిలో యాజమాన్య కమిటీలు ముఖ్యపాత్ర పోషించాలన్నారు మాడ్యూల్స్ పంపిణీ చేశారు. రిసోర్స్ పర్సన్స్‌గా వి శ్రీనివాసరావు, కె.ప్రసాద్, బి.శ్రీనివాస్ పాత్రో, ఆముజూరు ఈశ్వరరావు వ్యవహరించారు. మత్తు పదార్థాలను నిషేధించాలని ప్రతిజ్ఞ చేశారు. స్థానిక హెచ్ఎం బాలామణి పాల్గొన్నారు.

లైసెన్స్‌లు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల జారీ ప్రైవేటుపరంపై నిరసన

ప్రజాశక్తి-యలమంచిలి

ఆటో, మోటారు కార్మికులు తీవ్ర నష్టాలు పాలవుతున్న తరుణంలో లైసెన్సులు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేసే విధానాన్ని ప్రైవేటు వారికి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ గురువారం స్థానిక బస్‌కాంప్లెక్స్ ఆటో స్టాండ్ ఎదురుగా సిఐటియు ఆధ్వర్యాన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి చింతకాయల శివాజీ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మోటారు వెహికల్ చట్టానికి సవరణలు చేసి ఆటో, మోటారు కార్మికుల జీవనోపాధి దెబ్బ తీసిందన్నారు. తాము అధికారంలోకి వస్తే ఆటో, మోటారు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, సబ్సిడీతో కూడిన రూ.4 లక్షల రుణం అందిస్తామని, ప్రతి ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.15వేలు అందిస్తామని, జిఓ 21 రద్దు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన టిడిపి కూటమి నేతలు, అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని తుంగలో తొక్కారని విమర్శించారు. హామీలను అమలు చేయని కూటమి ప్రభుత్వం లైసెన్సులు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ విధానాన్ని ప్రైవేటు వారికి అప్పగించడం దారుణమన్నారు. ఇప్పటికే ఓలా, ఊబర్, రాపిడ్ వంటి విదేశీ యాప్‌లతో ఆటోల కిరాయిలు తగ్గి నష్టాల పాలవుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా ఎన్నికల్లో కూటమి నేతలు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రోడ్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ మండల కన్వీనర్ ఎం శ్రీనివాస్, దిమిలి ఆటో యూనియన్ స్టాండ్ అధ్యక్షులు ఏ.నాయుడు, కార్యదర్శి ఎన్.లోవరాజు, నాయకులు అనిల్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమం చేస్తున్న కార్మికులు, సిఐటియు నాయకులు

4 బ్యాంకు ఉద్యోగాలు సాధించిన సాయికుమార్

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట

కృషి ఉంటే సాధించ లేనిది ఏమీ లేదని నిరూపించాడు మండలంలోని రాజాం గ్రామానికి చెందిన మరిశ సాయికుమార్. పట్టుదలతో చదివి ఏకంగా నాలుగు బ్యాంకు ఉద్యోగాలు సాధించాడు. సాయికుమార్ డిప్లమో, బీటెక్ చేసి కొంతకాలంగా బ్యాంకు ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నారు. రెండు నెలలకు క్రితం తమిళనాడులో ఐడిబిఐ బ్యాంకు క్లర్క్‌గా ఎంపికయ్యాడు. ఆ ఉద్యోగం చేస్తూ మిగిలిన బ్యాంకు నోటిఫికేషన్లు రావడంతో వాటికి కూడా ప్రిపేర్ అయి, ఆ పోటీలు పరీక్షలు రాశాడు. ఈ క్రమంలో ఎస్‌బిఐ క్లర్క్ ఉద్యోగం వచ్చింది. ఆ ఉద్యోగంలో చేరిన వారం రోజుల్లోనే మరో రెండు బ్యాంకుల రిజల్ట్స్ వచ్చాయి. తెలంగాణ రూరల్ బ్యాంకు పిఓ, తెలంగాణ రూరల్ బ్యాంక్ క్లర్క్ ఉద్యోగాలు కూడా ఆయనకు వచ్చాయి. వీటిలో ఎస్‌బిఐ బ్యాంకు క్లర్కు ఉద్యోగాన్ని ఎంచుకున్నాడు. ఈ విషయం తెలిసిన తల్లిదండ్రులు మరిశ వెంకటరమణ, మరిశ నాగమణి, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, రాజాం యూత్ అసోసియేషన్ సభ్యులు కంఠంరెడ్డి సూర్యనారాయణ తదితరులు గురువారం సాయికుమార్‌ను అభినందించారు.

సాయికుమార్

కెఆర్‌కె కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ జన్మదిన వేడుకలలో భాగంగా గురువారం అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో కెఆర్‌కె కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రాంకీ ప్రారంభించారు. టాస్ వేసి అనంతరం కాసేపు ఆయన బ్యాటింగ్ చేశారు. క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు శ్రీరామదాసు గోవింద, దూలం గోపి, ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు, పరి, రామచంద్రరావు, రాపేటి రామ్‌కుమార్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ

ప్రజాశక్తి-కశింకోట : అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ జన్మదిన వారోత్సవాల్లో తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు ఆధ్వర్యాన ఐదో రోజు గురువారం మండలంలోని బుచ్చయ్యపేట, కొత్తపల్లి, పేరంటాపాలెం గ్రామాల్లో 400 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి భీమరశెట్టి రామకృష్ణ (రాంకీ) మహిళలకు చీరలు అందించారు. కొణతాల వారోత్సవాలు నిర్వహిస్తున్నందుకు గొంతిన శ్రీనివాసరావుకు, కూటమి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు ఉగ్గిన రమణమూర్తి, ఉల్లింగల రమేష్, నైనంశెట్టి రమణారావు, కలగా సోమేశ్వరరావు, కర్రి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ బుద్దిరెడ్డి గంగయ్య, సిద్ధిరెడ్డి సూర్యనారాయణ, ఎంపీటీసీ బుద్దిరెడ్డి అప్పడు, షేక్ దర్గా, షేక్ బాబర్, మళ్ల బాబు, బలిజి ముసిలి నాయుడు, దొడ్డి నాగేశ్వరరావు, శీరంశెట్టి వరలక్ష్మి పాల్గొన్నారు.

చీరలు పంపిణీ చేస్తున్న జనసేన నేత భీమరశెట్టి రాంకీ

ప్రధానమంత్రి పర్యటనకు పక్కాగా ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ కృష్ణన్

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరు కార్యాలయంలో జిల్లా అధికారులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జనవరి 8వ తేదీన ప్రధానమంత్రి అచ్యుతాపురం, నక్కపల్లి ప్రాంతాల్లో శంకుస్థాపన కార్యక్రమాలను విశాఖపట్నంలో జరిగే బహిరంగసభ నుండి వర్చువల్‌గా నిర్వహిస్తారని, ఆయా ప్రాంతాల ప్రజలతో ముఖాముఖి సంభాషిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. అచ్యుతాపురంలో అనకాపల్లి ఆర్‌డిఓ షేక్ ఆయిషా, నక్కపల్లిలో నర్సీపట్నం ఆర్‌డిఓ వివి.రమణలకు వర్చువల్ ఏర్పాట్ల బాధ్యతలు అప్పగించారు. బస్సులు, భోజన ఏర్పాట్ల బాధ్యతలను జిల్లా రవాణా అధికారి, సివిల్ సప్లయి అధికారి, జిల్లా పంచాయతీ అధికారులకు అప్పగించారు. మొత్తం కార్యక్రమం సమన్వయం చేసుకునేందుకు కలెక్టరు కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని కోరారు.

సర్పంచ్ నూకరాజుకు మాజీ మంత్రి పరామర్శ

ప్రజాశక్తి-మునగపాక : కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని వాడ్రాపల్లి గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజును మాజీ మంత్రి, వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ గురువారం పరామర్శించారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్‌తో కలిసి అమర్‌నాథ్ నూకరాజు నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. నూకరాజును పరామర్శించిన వారిలో ఎలమంచిలి ఎంపీపీ బొద్దపు గోవింద, అనకాపల్లి ఎంపీపీ గొర్లె సూరిబాబు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి కార్యకర్తలు ఉన్నారు.

నూకరాజుతో మాట్లాడుతున్న మాజీ మంత్రి అమర్‌నాథ్

ఆలిండియా ఇంటర్ వర్సిటీ టేబుల్ టెన్నిస్ పోటీలకు

డైట్ కాలేజీ విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కె.సింధు అఖిల భారత అంతర విశ్వవిద్యాలయాల టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైంది. ఈ నెల 3 నుంచి 5 వరకూ చెన్నై ఎయంఈటి యూనివర్సిటీలో జరగనున్న ఈ పోటీల్లో సింధు పాల్గొనబోతున్నట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బిసిహెచ్ శ్రీనివాసరావు గురువారం తెలిపారు. ఈ పోటీలకు తమ కళాశాల విద్యార్థిని ఎంపిక కావడం పట్ల కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్, ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్.జె.గణేష్ ప్రసాద్ రెడ్డి, డీన్ కె కృష్ణనాగు, డీన్ అడ్మిన్ డాక్టర్ కె ఈశ్వరరావు, కళాశాల అధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

కె.సింధు

సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని ముసిడిపల్లి గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి, జడ్పీటీసీ కర్రి సత్యం గురువారం శంకుస్థాపన చేశారు. గ్రామపంచాయతీ నిధులు రూ.10 లక్షలతో ఈ సిమెంట్ రోడ్డు నిర్మాణం చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ మతాల దేముడమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉరుకూల గంగాభవాని, స్థానిక ఎంపీటీసీ బొడ్డు లక్ష్మి, వైసిపి మండల అధ్యక్షుడు బూరె బాబురావు, పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు అప్పారావు, మతాల వెంకునాయుడు, పంచాయతీ కార్యదర్శి లింగన్న, ఇంజనీరింగ్ అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్బవరం : మండల కేంద్రం సబ్బవరం మేజర్ పంచాయతీ పోలీస్ స్టేషన్ వెనుక గల గెడ్డం వారి వీధిలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు గురువారం సర్పంచ్ గెడ్డం ప్రసాదరావు శంకుస్థాపన చేశారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆదేశాల మేరకు ఎన్ఆర్ఇజిఎస్ నిధులు 5.70 లక్షలు మంజూరు కావడంతో ఈ రోడ్డు నిర్మాణం చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బర్ల రమణ, పల్లా తాతారావు, కోరాడ శ్రీనివాసరావు, రోమాల చంద్రశేఖర్, గొర్లి కుమార స్వామి, కోన సోమేశ్వరరావు, చింతల శ్రీనివాసరావు, టి.రమణ, గెడ్డం రమేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరంలో శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ తదితరులు

తీరానికి కొట్టుకొచ్చిన తాబేళ్ల కళేబరాలు

మత్స్య సంపద రక్షణకు చర్యలు తీసుకోవాలి : గంగరాజు

ప్రజాశక్తి-రాంబిల్లి : మండలంలోని కొత్తపట్నం సముద్ర తీరానికి గురువారం మృతి చెందిన తాబేళ్లు కొట్టుకొచ్చాయి. మత్స్యకారులు వేటకు వెళ్లి వస్తున్న సమయంలో పదుల సంఖ్యలో పెద్ద తాబేళ్ల కళేబరాలు తీరంలో ఉన్నాయి. వీటిని చూసిన మత్స్యకారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. విషయం తెలుసుకున్న ఏపి మత్స్యకారుల, మత్స్య కార్మిక సంఘం జిల్లా నాయకులు చోడపల్లి గంగరాజు మత్స్యకారులతో కలిసి తీరానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఇజెడ్‌లు, పరవాడ ఫార్మా సిటీ కంపెనీలు విడుదల చేస్తున్న విష జలాల వలన సముద్ర తీరం కలుషితమై పెద్ద సంఖ్యలో తాబేలు, చేపలు మృత్యువాత పడుతున్నాయని తెలిపారు. ఈ రసాయన వ్యర్థ జలాల వల్ల సముద్రంలో మత్స్య సంపద నశించిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి, సముద్రంలో జీవిస్తున్న చేపలు, రొయ్యలు, తాబేలు, పీతలు తదితర జీవరాసుల రక్షణకు చర్యలు తీసుకోవాలని, చేపల వేట వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారుల ఉపాధి దెబ్బతినకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చోడపల్లి అప్పలరాజు, ఆంద్రయ్య, పెంటయ్య, అమ్మోరయ్య, కోదండరాం తదితరులు పాల్గొన్నారు.

తాబేళ్ల కళేబరాలను చూపుతున్న మత్స్యకారులు

కె.కోటపాడులో శిక్షణలో పాల్గొన్న ఎస్ఎంసి చైర్మన్లు, హెచ్ఎంలు

ఎస్ఎంసి చైర్మన్లు, హెచ్ఎంలకు శిక్షణ

ప్రజాశక్తి-చోడవరం : సమగ్ర శిక్ష -పాఠశాల విద్య ఆధ్వర్యంలో మండలంలోని 61 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లకు ఒక రోజు మండల స్థాయి శిక్షణా కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని మండలం విద్యాశాఖాధికారులు తిరుపతిరావు, సింహాచలం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీ ఏర్పాటు, విధులు, బాధ్యతలు, బాలల హక్కులు -పరిరక్షణ, పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశాల నిర్వహణ-విధి విధానాలు, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, పాఠశాలల సామాజిక తనిఖీ, పాఠశాలల అభివృద్ధి - ప్రజల భాగస్వామ్యం, సమకాలీన సమస్యలు-పరిష్కారాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. దీనికి శిక్షకులుగా కొండలరావు, గంగాధర్, రమేష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కెవియమ్.నాయుడు, సుబ్రహ్మణ్యం, రవిశంకర్, నాగలక్ష్మి పాల్గొన్నారు.

కె.కోటపాడు : మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్లకు గురువారం ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ఎంఆర్సి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కే సత్యనారాయణ మాట్లాడుతూ ఎస్ఎంసి చైర్మన్లు, సభ్యుల విధులు, బాధ్యతలు తెలియజేశారు. పాఠశాలకు సక్రమంగా రాని విద్యార్థులను గుర్తించి వారు ప్రతిరోజు హాజరయ్యేటట్లు చూడాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించినట్లు, టాయిలెట్లు నిర్వహణ మెరుగ్గా ఉండేటట్లు చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 డివిడి ప్రసాద్, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, టీచర్లు శ్రీనివాసరావు, కె.శ్రీనివాస్, బి శ్రీరామ్ పాల్గొన్నారు.

నష్టపోయిన వరి రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : నవంబర్, డిసెంబర్ నెలలో కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆర్డిఒ ఆయిషాకు ప్రజా రాజకీయ వేదిక, రైతు స్వరాజ్య వేదిక, ఏపి రైతు సంఘం ప్రతినిధులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ బాగా కలిసి వచ్చిందని ఆనందపడే లోపే నవంబర్ డిసెంబర్లలో కురిసిన వర్షాలకు వరి పంటకు పొలాల్లోనే నష్ట జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా రాజకీయ వేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్ బాబు, రైతు స్వరాజ్య వేదిక కన్వీనర్ గాడి బాలు, ఏపి రైతు సంఘం నేతలు కోరిబిల్లి శంకర్రావు, కోన లక్ష్మణ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-యలమంచిలి : మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంచి ధరకే ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఇది గమనించి రైతులు దళారుల బారిన పడకుండా ప్రభుత్వానికి విక్రయించాలని కోరారు. సాధారణ రకం వరికి రూ.2,300, గ్రేడ్-ఎ రకానికి రూ.2,320 ధర ఇస్తున్నట్లు చెప్పారు. సరఫరా చేసిన ఒకటి రెండు రోజుల్లో సొమ్ము రైతు ఖాతాకు చేర్చడానికి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. వ్యవసాయాధికారి మోహనరావు మాట్లాడుతూ రైతులకు అవసరమైన గోనె సంచులు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రమాకుమారి, ఏఇఒ దేముడు సిబ్బంది పాల్గొన్నారు.

కాశీపురంలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని కాశీపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఎల్వై.కాంతమ్మ ఆధ్వర్యంలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కొండెంపూడి ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ రాజ్ కుమార్, సౌజన్య ఇందులో పాల్గొని వేరుశనగ పంటలో నూనెగింజలలో సామూహిక ప్రదర్శన నిర్వహించారు. వేరుశనగ విత్తనాలకు మాన్కోజెబ్ కార్బన్డైజమ్ మందుతో విత్తనశుద్ధి చేసి రైతులకు చూపించారు. ఈ కార్యక్రమంలో కాశీపురం గ్రామ సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి, టిడిపి మండల అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

యువతను మభ్యపెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

సిపిఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు

ప్రజాశక్తి-అనకాపల్లి

రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు చెబుతూ యువతను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించడంపై దృష్టి సారించినట్లు బుధవారం విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవిరావు చెప్పారని, కాని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం చేసిన డిఎస్సీ నోటిఫికేషన్ నేటికీ విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ ఎస్సీ వర్గీకరణ వల్లే నోటిఫికేషన్ విడుదల చేయడం లేదని చెప్పడం సరికాదని పేర్కొన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది యువతీ, యువకులు పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్నారని, మొదటి సంతకం చేసిన డిఎస్సీనే గాలికొదిలేసి రేపు, మాపో విడుదల చేస్తున్నట్లు ప్రకటిస్తున్నారని, దీంతో ప్రభుత్వంపై యువతలో అసంతృప్తి వస్తున్న సమయంలో వారిని మభ్యపెట్టడానికి ఎమ్మెల్సీ చిరంజీవిరావు ప్రకటన చేశారు తప్పా మరొకటి కాదని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబే సూపర్ 6 పథకాలను సాధ్యాసాధ్యాలను బట్టి అమలు చేస్తామని ప్రకటించారంటే రాష్ట్రంలో యువతకు ఉపాధి ఏవిధంగా కల్పిస్తారో అర్థమౌతుందన్నారు. యాపుల పేరుతో బోధనేతర పనులు ఎక్కువగా వున్నాయని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డిఎస్సీ ప్రకటించాలని, ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తగ్గించాలని డిమాండ్ చేశారు.

రోడ్డు రవాణా రంగ కార్మికుల సదస్సును జయప్రదం చేయాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకరరావు

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న శంకరరావు, కార్మికులు

ప్రజాశక్తి-అనకాపల్లి

రోడ్డు ట్రాన్స్పోర్టు డ్రైవర్లు, కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 5న నిర్వహించే రోడ్డు రవాణా రంగ కార్మికుల సదస్సును జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు సిఐటియు ఆధ్వర్యంలో గురువారం సదస్సుపై కరపత్ర ప్రచారం చేశారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన భారత న్యాయ సంహిత చట్టం వలన రానున్న రోజుల్లో డ్రైవర్ల వృత్తి ప్రమాదంలో పడనుందని ఆందోళన వ్యక్తం చేశారు. సరైన రోడ్లు లేకపోవడం, పెరుగుతున్న వాహనాలకు అనుగుణంగా రోడ్లు వెడల్పు లేకపోవడం, ట్రాఫిక్ రూల్స్పై అవగాహన లేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. కాని ఈ ప్రమాదాలకు డ్రైవర్ను కారణం చేస్తూ తెచ్చిన ఈ చట్టం దుర్మార్గమైందన్నారు. మరో వైపు ఆర్టిఓ కార్యాలయంలో జారీ చేయాల్సిన లైసెన్సులు, వెహికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్లును ఈ నెల నుండి ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇది చాలా ప్రమాదకరమైన నిర్ణయమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మోటార్ కార్మికుల రక్షణకై జరుగు ఈ సదస్సుకు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం సిఐటియు నాయకులు పలక సత్యనారాయణ, కార్మికులు పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-కశింకోట

కశింకోట మండలం తాళ్లపాలెం సెక్షన్ పరిధిలోని కన్నూరుపాలెం సబ్ స్టేషన్ మెయింటినెన్స్ పనుల కారణంగా శుక్రవారం ఉదయం 10 నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఎపిఈపిడిసిఎల్ ఈఈ రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని కారణంగా కన్నూరుపాలెం, తీడ, చరకం, సుందరయ్యపేట, ఆనందపురం, లాలం కొత్తూరు, జి.భీమవరం, సింగవరం, అచ్చెర్ల, మోస్సిపేట, గోకవానిపాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని, దీనికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

యలమంచిలి : నరసింగబిల్లి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో 11కెవి మెలిపాక ఫీడర్, దార్లపూడి సబ్స్టేషన్ పరిధిలోని 11 కెవి కొత్తలి ఫీడర్ లైన్ మెయింటెనెన్స్ కోసం శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు అనకాపల్లి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లో ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు ఉదయం 8 నుండి సాయంత్రం 5వరకు సరఫరా ఉంటుందని పేర్కొన్నారు. ట్రీ కటింగ్ నిమిత్తం మెలిపాక, యాదగిరిపాలెం, జంపపాలెం, తురంగలపాలెం, చూచుకొండ, కొత్తలి, పేరంటాలపాలెం, ములకలాపల్లి, మన్యం పాలెం గ్రామాల్లో విద్యుత్ నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు.

కె.కోటపాడు : స్థానిక సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గొండుపాలెం ఫీడర్లో శుక్రవారం సాంకేతిక పనుల నిమిత్తం పలు గ్రామాల్లో విద్యుత్కు అంతరాయం కలుగుతుందని సబ్ స్టేషన్ ఏఈ చంద్రశేఖర్ తెలిపారు. గుల్లేపల్లి, చౌడువాడ, గొండుపాలెం, మల్లంపాలెం గ్రామాల్లో ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు విద్యుత్తు అంతరాయం కలుగుతుందని, ప్రజలు సహకరించవలసిందిగా కోరారు.

మృతి చెందిన రైతు కుటుంబాలకు సహాయం

ప్రజాశక్తి-దేవరాపల్లి

శ్రీరామ రైతు సంక్షేమ సంఘం సభ్యులుగా ఉండి 2024 సంవత్సరంలో మరణించిన రైతు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.5000 చొప్పున 15 కుటుంబాలకు రూ.75,000 సంఘం పెద్దలు చేతుల మీదుగా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ఫౌండర్ కెవి రమణ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న రైతుల సంక్షేమం కోసం 100 కుటుంబాలతో 2009లో ప్రారంభించిన ఈ సంఘంలో ప్రస్తుతం 200 కుటుంబాలు సభ్యులుగా ఉన్నట్లు తెలిపారు. ప్రతినెల ఒకటో తేదీన 200 కుటుంబాలు సమావేశమై కష్టసుఖాలు మాట్లాడుకొని, ప్రతి ఒక్కరూ నెలకు వంద రూపాయలు చొప్పున ఈ సంఘంలో పొదుపు చేస్తారని చెప్పారు. సభ్య రైతు కుటుంబాల్లో ఎవరైనా మరణిస్తే ఆ వ్యక్తి దహన సంస్కారాల నిమిత్తం రూ.5వేలు చొప్పున అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కోటాన రామునాయుడు, సెక్రటరీ అవతారం, వైస్ ప్రెసిడెంట్ గవిరెడ్డి దేముడునాయుడు, 200 మంది రైతులు పాల్గొన్నారు.

రైతుల కోసమే విశాఖ డెయిరీ నిర్ణయాలకు మద్దతు

ఎమ్మెల్యే సుందరపు విజయ్కుమార్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయ్కుమార్

ప్రజాశక్తి-యలమంచిలి

రైతుల కోసం విశాఖ డెయిరీ చేపట్టిన కార్యక్రమాల వల్లే డెయిరీ నిర్ణయాలకు మద్దతు తెలియజేస్తున్నట్లు యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్కుమార్ అన్నారు. మండలంలోని పెంజెరువు పక్కన ప్రైవేటు ఫంక్షన్ హాల్లో గురువారం విశాఖ డెయిరీ ఏర్పాటు చేసిన నగదు బదిలీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డెయిరీ యలమంచిలి యూనిట్ పరిధిలోని రైతులకు సుమారు రూ.8.50 కోట్లు చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. తొలుత తులసీరావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయం గిట్టుబాటు కాని క్లిష్ట సమయంలో రైతులకు నేనున్నాననంటూ డెయిరీ చూపిన బాట ఆదర్శనీయమని పేర్కొన్నారు. రైతులకు అనేక సౌకర్యాలు కల్పించడంతో పాటు సామాజిక బాధ్యతగా చెరువులు తవ్వకం, కాలువల పూడికలు తీయడం, రిజర్వాయర్లు నిర్మించడం, వంతెనలు నిర్మించడం, కల్యాణ మండపాలు, సామాజికభవనాలు నిర్మించడం లాంటి పనులు చేసినట్లు చెప్పారు. డెయిరీ డైరెక్టర్ పిళ్లా రమాకుమారి మాట్లాడుతూ విశాఖ డెయిరీ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొందని, రైతులు అండగా ఉన్నంత కాలం డెయిరీ అభివృద్ధి వైపే పయనిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డెయిరీ డైరెక్టర్లు, రైతులు, ఉత్పత్తి యూనిట్ అధ్యక్షులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

ప్రజాశక్తి-సబ్బవరం

రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని డిప్యూటీ తహశీల్దార్ సిహెచ్.అప్పారావు అన్నారు. మండలంలోని ఆరిపాకలో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలపై 52 అర్జీలు అందినట్లు ఆయన చెప్పారు. ఈ అర్జీలను దర్యాప్తు చేసి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి శరగడం రూప్లీలక్ష్మిరాణి, సర్పంచ్, కూటమి నేతలు ఆడారి నాగరాజు, పిన్నమరాజు సత్యనారాయణ రాజు, కాళ్ల శ్రీను, వెంకట అప్పారావు, భూ రీ సర్వే డిటి ఎం.గణపతిరావు, వెలుగు సర్వేయర్ రాంబాబు, వీఆర్వో బి.అప్పలరాజు, విలేజ్ సర్వేయర్ రవితేజ, విఆర్ఏ ఆరిపాక నర్సింగరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మండల తహశీల్దార్ ఎం.లక్ష్మి అన్నారు. మండలంలోని రాజాం, నీలకంఠాపురం గ్రామాల్లో గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. గ్రామస్తుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్, స్థానిక సర్పంచ్లు మరిసా నాని, పడాల నాగభూషణం, మాజీ ఎంపీటీసీ మనిషా సతీష్, మాజీ సర్పంచ్ కోట సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆనందపురం : ఆనందపురం గ్రామ పంచాయతీలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 61 అర్జీలు వచ్చాయని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు డిప్యూటీ తహశీల్దార్ చేతన్కుమార్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చందక లక్ష్మి, సూరిబాబు, ఉపసర్పంచ్ బంటుబిల్లి రమణమ్మ, విఆర్ఒ అప్పారావు, మాజీ వైస్ ఎంపిపి మీసాల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ శ్రీనాథ్ నారాయణరావు, అంగటి రాము, రెడ్డి బాబు, బమ్మిడి సూర్యనారాయణ,తారక్ పాల్గొన్నారు.

రోడ్డు సదుపాయం కల్పించరూ..

అడవిలో నడిచి వెళుతున్న గిరిజనులు

ప్రజాశక్తి-చీడికాడ:కోనాం పంచాయితీలో రెల్లలపాలెం గిరిజన గ్రామానికి వాలాబు నుండి రోడ్డు సదుపాయం కల్పించాలని ఆదివాసి గిరిజన సంఘం ఐదోవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి ఇరట. నరసింహమూర్తి, ఆయా గ్రామాల గిరిజనులు కోట గంగరాజు, కోట దేముడు, సోమల సూర్యనారయణ కోరారు. తమ గోడును విలేకర్లకు వెల్లబోసుకున్నారు. చీడికాడ మండలంలో కోనాం పంచాయతీలో గిరిజన గ్రామమైన రెల్లలపాలెం గిరిజన గ్రామానికి దేవరపల్లి మండలం వాలాబు నుండి చీడికాడ మండలం కోణం పంచాయితీ రెల్లలపాలెం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. కోణం సంతకి రావడానికి సుమారు పది కిలోమీటర్లు కాలినడకన నడిచి నిత్యావసర వస్తువులు కొనుక్కుని భుజాలపై, తలపై మోసుకుని కాలినడకన వెళ్ళవలసి వస్తుందన్నారు. ముసలివారు, గర్భిణీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వాలు మారినా తమ గ్రామానికి మార్పు రాలేదని తెలిపారు. అభివృద్ధిలో ఆమడ దూరంలో గ్రామం ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్, ఎంపీడీవో, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తక్షణమే రెల్లలపాలెం గిరిజన గ్రామానికి వాలాబు నుండి రోడ్డు సదుపాయం కల్పించాలని కోరారు.

పావు కిలో వెండి వితరణ

ప్రజాశక్తి- మాడుగుల:మండలంలోని ఎం.కోడూరు. మోదకొండమ్మ అమ్మవారి ఆలయానికి అదే గ్రామానికి చెందిన మర్లోతి గంగతల్లి కుమారుడు సత్తిబాబు, దుర్గ దంపతులు కుమారులు భాస్కర్‌రావు, ప్రసాద్ లు పావు కిలో వెండిని ఆలయ కమిటీ చైర్మన్, గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావుకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగిరెడ్ల లింగన్న, పడాల అప్పలనాయుడు, చిట్టిబాబు, జొన్నపిల్లి నాగరాజు, ముమ్మిన రవణ బాబు, కలిమగోపాల్,పోతిన జగదీష్ పాల్గొన్నారు.

4న ఎఎల్.పురంలో గ్రామసభ

ప్రజాశక్తి-గొలుగొండ:గొలుగొండ మండలం ఏఎల్.పురం మేజర్ పంచాయతీ కార్యాలయంలో ఈ నెల 4న గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని పంచాయతీ సర్పంచ్ లోచల సుజాత తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో విధిగా ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొనాలని, అలాగే తగు సూచనలు సలహాలు ఇవ్వాలని ఆమె కోరారు.

4న స్పీకర్ అయ్యన్న పర్యటన

ప్రజాశక్తి-గొలుగొండ:గొలుగొండ మండలం ఏఎల్.పురం గ్రామంలో ఈ నెల 4వ తేదీన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పర్యటించనున్నట్లు మాజీ జెడ్పీటీసీ చిటికెల తారక వేణుగోపాల్ తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పథకాన్ని స్పీకర్ ప్రారంభించనున్నారన్నారు.

వైభవంగా వెంకన్న తిరువీధి సేవ

ప్రజాశక్తి -నక్కపల్లి:ప్రాచీన పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్న ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం పెద్ద పల్లకి వాహనంపై వెంకన్న భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులను తిరువీధి సేవ నిర్వహించారు. భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

ఊరేగిస్తున్న భుక్తులు

గ్రామ సభలతో సమస్యల పరిష్కారం

హాజరైన అదికారులు, నాయకులు

ప్రజాశక్తి - మాడుగుల:గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభల ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని కేజాపురం ఎంపీటీసీ భీశెట్టి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలో కస్పా జగన్నాధపురం గ్రామంలో సర్పంచ్ జామి రవణ బాబు అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు.సభలో ఆయన మాట్లాడుతూ పారిశుధ్యం పంచాయతీ పాలకవర్గము ప్రత్యేక దష్టి సారించాలని ప్రజలకు ఎటువంటి రోగాలు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఇల్లు నిర్మాణానికి సొంత స్థలం ఉన్న వారు దరఖాస్తు చేసుకొని వారి పేరును సచివాలయం లో నమోదు చేయించుకోవాలని కోరారు. అలాగే పంట పొలాల్లో కోతులు బెడద ఎక్కువగా ఉందని పంటలను పండ్ల తోటలను పాడు చేయటం వలన రైతులు ఆర్థికంగా నష్టపోవుటయే గాక కోతులు ఊర్లోకి వచ్చి చిన్న పిల్లలను గాయపరుస్తున్నాయని వెంటనే ఈ విషయమై పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసి జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకువెళ్లే సమస్యను పరిష్కరించాలని పేర్కొన్నారు.కుక్కల బెడద ఎక్కువగా ఉన్నందున వాటి వలన ఆపద రాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు ఉన్నారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు బీశెట్టి కోటి అప్పారావు, ఆడారి వెంకట్రావు టిడిపి సీనియర్ నాయకుడు సరగడం ఆదిబాబు బూత్ కన్వీనర్లు ఎల్లపు రాము, చిన్నం దాలి బాబు, జనసేన గ్రామ శాఖ అధ్యక్షుడు కాళ్ల హరిబాల కష్ణమూర్తి, కార్యదర్శి కర్రీ ఈశ్వర రావు పాల్గొన్నారు.

జిల్లా సదస్సును జయప్రదం చేయండి



మాట్లాడుతున్న సిఐటియు నేత రాజు

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:ఈ నెల 5తేదీన అనకాపల్లిలో జరుగుతున్న రవాణా రంగంపై జరిగే జిల్లా సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని నర్సీపట్నం ఆటో, టాక్సీ, గూడ్స్ ఆటో స్టాండ్‌లలో సిఐటియు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఈ సందర్భాగా సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ, కేంద్రంలో బి.జె.పి, రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వ విధానాల ఫలితంగా ఆటో, మోటార్ రంగ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. లైసెన్సులు, ఫిట్ నెస్ సర్టిఫికెట్లు ప్రైవేటుకు అప్పగించడంతో మరింత ఆర్థిక భారం పడుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆధీనంలోనే రవాణా సేవలు నడపాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆటో, మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, ఆటో కొనుగోలుకు ప్రభుత్వ బ్యాంకుల ద్వారా సబ్సిడీతో 4.లక్షలు రుణాలు మంజూరు చేస్తామని, ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ కు వాహన మిత్ర పథకం ద్వారా సంవత్సరానికి 15 వేలు ఇస్తామని, జి.వో నెంబర్ 21, రద్దు చేస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇప్పటికే వోలా, ఊబర్, రాపిడ్ వంటి వాటితో ఆటో కిరాయిలు తగ్గిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయుకులు ఈరెల్లి చిరంజీవి, ఆటో యూనియన్ రెడ్డి శ్రీను, రాంబాబు, అప్పారావు, చిన్నబ్బాయ్ పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీపై అధికారుల ఆరా

బుచ్చయ్యపేటలో..విచారణ చేపడుతున్న అధికారులు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : పింఛన్ల పంపిణీ విధానంపై మండలంలోని రాజాం, పెదపూడి, దిబ్బిడి, చిన్నప్పన్నపాలెం తదితర గ్రామాల్లో అధికారులు గురువారం ఆరా తీశారు. మండలంలో 35 మంది పెన్షన్‌దారుల నుండి ఐవిఆర్ కాల్‌లో ఫిర్యాదు రావడంతో పెన్షన్లను సక్రమంగా పంపిణీ చేశారా? లేదా? అన్న వివరాలతో ప్రభుత్వం ఐవిఆర్ఎస్ సర్వేలో లబ్ధిదారుల నుండి వివరాలను సేకరించారు. ఫిర్యాదులపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు లబ్ధిదారుల ఇంటికి అధికారులు వెళ్లి సమాచారాన్ని సేకరించారు. పూర్తిస్థాయిలో పెన్షన్లు పంపిణీ చేసినట్లు లబ్ధిదారులు తెలపడంతో అధికారులు నమోదు చేసుకున్నారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్ ఎం.లక్ష్మి, ఎంపీడీవో విజయలక్ష్మి, మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నక్కపల్లి:మండలంలో పింఛన్ నగదు పంపిణీలో ద్వారా వచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల ప్రత్యేక అధికారి పి ప్రసాద్, తహసిల్దార్ నరసింహమూర్తి, ఎంపీడీవో సీతారామరాజు, ఇన్చార్జ్ ఎం శ్రీను,విచారణ చేపట్టారు. అమలాపురం,చినదొడ్డిగల్లు, దేవవరం, డొంకాడ, దోసలపాడు, గుల్లిపాడు,జానకయ్యపేట, కాగిత,పెద తీనార్ల, రాజయ్యపేట, ఉద్దండ పురం, వేంపాడు గ్రామాల్లో 20 మంది లబ్ధిదారుల నుండి వచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు పాల్గొన్నారు.

గొలుగొండ:మండలంలో పెన్షన్‌దారులు నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని అపరిచిత వ్యక్తులు జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఉన్నతాధికారులు ఆదేశాలతో తహసీల్దార్ పీ.శ్రీనివాసరావు, ఎంపిడిఒ మేరీరోజ్ పెన్షన్లు దారుల ఇంటికి వెళ్లి విచారణ చేపడుతున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, సమగ్ర విచారణ చేసి జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం అందించడం జరుగుతుందన్నారు.

నక్కపల్లిలో...విచారణ చేస్తున్న అధికారులు

మొక్కను నాటుతున్న సర్పంచ్

కొబ్బరి మొక్కలు నాటివేత

ప్రజాశక్తి- రావికమతం:పలు రకాల మొక్కలు నాటడంతో వాతావరణ కాలుష్యం తగ్గడంతో పాటు ఆదాయ వనరుగా ఎంతో ఉపయోగపడుతుందని సర్పంచు దాసరి సూర్య కుమారి అన్నారు. మండలంలో కవగుంట గ్రామంలో సర్పంచ్ చేతుల మీదుగా గురువారం కొబ్బరి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం ద్వారా 250 కొబ్బరి మొక్కలు మంజూరు అయ్యాయన్నారు. మూడేళ్లలో మంచి ఫలసాయానికి వస్తాయని, అప్పుడు గ్రామపంచాయతీకి ఒక ఆదాయ వనరుగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కాశి, టిఏ కొండాజి, వరహాలు, వార్డ్ మెంబర్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

హామీల అమలుకు ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి -రావికమతం: తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాజాన కొండ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పింఛన్ను నాలుగు వేల రూపాయలకు పెంచిందని తెలిపారు. వికలాంగులకు ఒక్కసారిగా 3వేలునుంచి 6వేల రూపాయలకు పెంచడం చరిత్రలో ఏ రాష్ట్రంలో ఇలా జరగలేదన్నారు.ఉచిత గ్యాస్ కనెక్షన్లు మహిళలందరికీ అందిస్తుందన్నారు. రానున్న రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తారన్నారు. మండలంలో ఉన్న 28 గ్రామ పంచాయతీలకు సిసి రోడ్లు, డ్రైయిన్ లకు చోడవరం శాసనసభ్యులు కే ఎస్ ఎన్ ఎస్ రాజు నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు.

'వాసవి జాగృతి' వైస్ గవర్నర్‌గా శ్రీనాథు ఎంపిక

ప్రజాశక్తి -మాడుగుల: వాసవి జాగృతి ఇంటర్నేషనల్ అనకాపల్లి జిల్లా వైస్ గవర్నర్గా మాడుగులకు చెందిన శ్రీనాథు శ్రీనివాసరావు ఎంపిక అయ్యారు. వాసవి జాగృతి ఇంటర్నేషనల్. సంఘ వ్యవస్థాపకులు తిరువీధి వేణుగోపాల్ ఆధ్వర్యాన అనకాపల్లి లో జరిగిన సమావేశంలో శ్రీనాథుశ్రీనివాసరావు తో పాటు మాడుగుల వాసవి జాగృతి ఇంటర్నేషనల్ మాడుగుల క్లబ్ ప్రెసిడెంట్‌గా పుట్టా వాసు, సెక్రటరీగా పాలకుర్తి పద్మ. ట్రెజరర్.గా పుట్టా స్వాతిలను ఎంపిక చేసి వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

కేలండర్ ఆవిష్కరిస్తున్న ఎంఇఒలు

యుటిఎఫ్ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని చీడిగుమ్మల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి-1 సత్యనారాయణ, మండల విద్యాశాఖాధికారి-2 చేతుల మీదుగా యుటిఎఫ్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి.గాయత్రి మాట్లాడుతూ, జనవరి 5, 6, 7, 8 తేదీల్లో కాకినాడలో జరిగే రాష్ట్ర స్థాయి యూటిఎఫ్ స్వర్ణోత్సవాలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల గౌరవ అధ్యక్షులు కె.రాజబాబు, మండల అధ్యక్షులు కె.శోభన్, ప్రధాన కార్యదర్శి సిహెచ్.అప్పారావు పాల్గొన్నారు.

సాగుదారులకు పరిహారం చెల్లించాలని వినతి

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి మండలంలో వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కోసం సేకరించిన సాగు భూములకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి రాజేష్ కోరారు. గురువారం సాగుదారులతో కలిసి తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏపీఐఐసీ కార్యాలయంలో ఏపీఐఐసి జోనల్ మేనేజర్ హరిప్రసాద్, అసిస్టెంట్ జోనల్ మేనేజర్ శ్రీనుబాబులకు సాగు భూములకు సంబంధించిన సాగుదారులకు నష్టపరిహారం అందించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.మండలంలో రాజయ్య పేట, బుచ్చి రాజు పేట, చందనాడ, వేంపాడు, డిఎల్ పురం గ్రామాల్లో సేకరించిన సాగు భూములకు నష్టపలహారం చెల్లించక పోవడంతో సాగుదారులు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు సర్వేలు పేరు చెప్పి కాలయాపన చేస్తున్నారన్నారు. నష్టపరిహారం చెల్లించకుండా కార్యాలయాలు చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. జోనల్ మేనేజర్ స్పందిస్తూ సమస్య ను వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి భూములకు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.గోవింద్ ,టి.ప్రసాద్, ఎం.బైరాగిరాజు, పి.మాధవస్వామి, సి.హెచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

జోనల్ మేనేజర్‌కు వినతి పత్రం ఇస్తున్న సాగుదారులు, నాయకులు

అల్లూరి విగ్రహం ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలి

-అల్లూరి సేవాసమితి, సిపిఎం

ప్రజాశక్తి-ఎస్.రాయవరం: మండలంలోని లింగరాజు పాలెం గ్రామంలో డిశంబరు 31న అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకల్లో అల్లూరి విగ్రహం ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని అల్లూరి సీతారామరాజు సేవా సంఘం సభ్యులు, సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. ఈ విషయం పై గురువారం ఉదయం లింగరాజుపాలెం గ్రామంలో అల్లూరి సీతారామరాజు సేవా సమితి సభ్యులు దండు గణపతిరాజు, సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యమ్ అప్పలరాజులు అల్లూరి విగ్రహానికి పులమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా డిశంబరు 31 అర్ధరాత్రి దాటిన తరువాత కొంతమంది దుండగులు మద్యం, గంజాయి మత్తులో అల్లూరి విగ్రహం పగుల గొట్టారన్నారు. గ్రామంలో పలు ద్విచక్రవాహనాలు ధ్వంసానికి పాల్పడ్డారన్నారు. నిందితులు ఎవరైనా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయమై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు యమ్ సత్యన్నారాయణ, రాజేష్, కంచి శివ, నాగేశ్వరావు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నేతలు

శ్మశాన వాటిక సమస్యపై నిలదీత

నిలదీస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి -కోటవురట్ల:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులలో నైనా కనీసం శ్మశాన వాటిక సమస్యను పరిష్కరించాలంటూ గురువారం తంగేడు గ్రామంలో రెవెన్యూ సదస్సులో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పలుమార్లు పి జి ఆర్ ఎస్‌కు కూడా ఫిర్యాదు చేశామని, అయినా సమస్య పరిష్కారం కాలేదంటూ గ్రామానికి చెందిన పలువురు కూటమి ప్రభుత్వ నాయకులు ఫిర్యాదు చేయడం విశేషం. గతంలో చేసిన ఫిర్యాదుకు తప్పుడు సమాచారం ఇచ్చారంటూ వారు సదస్సులో ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వే నెంబరు 157-1లో గెడ్డ పోరంబోకులో శ్మశాన వాటిక నిర్మించేవారమని ప్రస్తుతం ఆ ప్రాంతం ఆక్రమణకు గురైందని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని గ్రామానికి చెందిన పలువురు ఫిర్యాదు చేశారు. సమస్య పట్ల సమగ్ర సర్వే నిర్వహించి పరిష్కరిస్తామని రెవెన్యూ అధికారులు ఫిర్యాదుదారులకు వెల్లడించారు.య అదేవిధంగా సదస్సులో నాలుగు ఫిర్యాదులు అందినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శివ, డిటి రమేష్, ఆర్ఐ ఊర్ధవరావు, మండల సర్వేయర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సాధన చేస్తున్న క్రీడాకారులు

క్రీడా శిక్షణా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి -నర్సీపట్నంటౌన్:మున్సిపాలిటీ పరిధిలోని పెదబొడ్డేపల్లిలో ఆర్‌సిఎం పాఠశాల గ్రౌండ్‌లో కోచ్ వేపాడ ప్రియాంక ఉషు, బాక్సింగ్, కరాటే, యోగాలలో శిక్షణ తరగతులు గురువారం ప్రారంభించారు. నర్సీపట్నం, బొడ్డేపల్లి, చెట్టుపల్లి, రోలుగుంట, మాకవరపాలెం ప్రాంతాల నుండి బాల బాలికలు శిక్షణకు వస్తున్నారన్నారు. ఈ ప్రాంత బాల బాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. తాను స్టేట్ రిఫర్ జడ్జిగా కూడా సెలెక్ట్ అయినట్లు తెలిపారు. బాలికలకు సెల్ఫ్ ప్రొటెక్షన్ టెక్నిక్‌లలో స్పెషల్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ఫోన్: 7382329353లో సంప్రదించాలని సూచించారు.

సారా పులుపు ధ్వంసం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: మండలంలో నాటు సారా తయారీ స్థావరాలపై నర్సీపట్నం పోలీసులు ముమ్మర దాడులు నిర్వహించారు.నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై పి.రాజారావు, సిబ్బంది గురువారం మండలంలోని ధర్మసాగరం గ్రామ శివారులో నాటు సారా తయారీ స్థావరాలపై దాడి చేసారు. ఈ దాడులలో నాటు సారా తయారీకి ఉపయోగించే పులుపు సుమారు 3000 లీటర్లను ధ్వంసం చేయడం జరిగిందని ఎస్ఐ రాజారావు తెలిపారు. అక్రమంగా మద్యం అమ్మకాలు జరిగిపోలీస్ సమాచారం అందించాలని కోరారు. సారా తయారు చేసినా, అమ్మినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మున్సిపల్ కమిషనర్‌పై ఫిర్యాదు

ప్రజాశక్తి- నర్సీపట్నంటౌన్ :స్థానిక మున్సిపల్ కమిషనర్ సురేంద్ర పై చైర్పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి గురువారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆమె మీడియాతో మాట్లాడుతూ, డిసెంబర్ 31న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించేందుకు కౌన్సిలర్లకు అజెండా పంపించడం జరిగిందని, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప దినాలు మూలంగా మీటింగు వాయిదా వేయమని మున్సిపల్ కమీషనర్ కు లెటర్ పంపించడం జరిగిందన్నారు. అయినప్పటికి మున్సిపల్ కమీషనర్ ఆ లెటర్ కు సమాధానం ఇవ్వలేదన్నారు.స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఎక్స్ అఫిషియో సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్నట్లు 31.12.2014 ఉదయం 8గంటలకు చేస్తున్నట్లు అదే రోజు ఉదయం 10 గంటలకు మున్సిపల్ కమీషనర్ సమాచారమిచ్చారని అన్నారు. ఆయన స్వంత నిర్ణయాలతో 31.12.2024 న ఏక పక్షంగా కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారన్నారు. కౌన్సిల్ సభ్యులకు, తనకు గాని ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుతో ఎక్స్ అఫీషియో మెంబర్ గా ప్రమాణ స్వీకారం చేయించారన్నారు. ప్రోటోకాల్ ఉల్లంఘన చేస్తూ, చట్ట విరుద్ధముగా పార్టీ మీటింగు మాదిరిగా కౌన్సిల్ సభలో వ్యవహరించారన్నారు. కమిషనర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు ఫిర్యాదు చేశానన్నారు.

ఫిర్యాదు చేస్తున్న చైర్‌పర్సన్

ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ ప్రారంభం

ఆర్ఎస్ బ్రదర్స్ షోరూమ్‌ను ప్రారంభిస్తున్న మీనాక్షి చౌదరి

సందడి చేసిన సినీ తార మీనాక్షి చౌదరి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జగదాంబ జంక్షన్‌లో కొత్తగా ఏర్పాటుచేసిన ఆర్ఎస్.బ్రదర్స్ షాపింగ్ మాల్‌ను సినీ తార మీనాక్షి చౌదరి గురువారం ప్రారంభించారు. షాపింగ్ మాల్ అంతా కలియతిరుగుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కొత్త సంవత్సరంలో సరికొత్త షాపింగ్ అనుభవాన్ని అందించే వైవిధ్య భరిత వస్త్ర శ్రేణి ఆర్ఎస్.బ్రదర్స్ షో రూమ్ చూసిన తనకు ఆనందం, ఆశ్చర్యం ఒకేసారి కలిగాయని చెప్పారు. అందుబాటు ధరలలో అత్యంత నాణ్యమైన వస్త్రాలకు పెట్టింది పేరుగా ఆర్ఎస్ బ్రదర్స్ తెలుగు రాష్ట్రాల్లో ఉందన్నారు. విశాఖ వాసుల అభిమాన షోరూమ్‌గా ఇది త్వరలోనే ఆదరణ పొందుతుందన్నారు. ఈ షో రూమ్ అందిస్తున్న ప్రారంభ ఆఫర్లను ఆస్వాదించాలని కోరారు. అనంతరం ఆమె షాపు ప్రవేశం వద్ద ఏర్పాటుచేసిన వేదికపై ఉండి అక్కడికి చేరిన అశేష ప్రజలను పలకరిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్, బండారు సత్యనారాయణమూర్తి, పి.విష్ణుకుమార్‌రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఆర్ఎస్ బ్రదర్స్ రిటైల్ ఇండియా డైరెక్టర్లు పి.వెంకటేశ్వర్లు, ఎస్.రాజమౌళి, టి.ప్రసాదరావు మాట్లాడుతూ, నాణ్యతలో అగ్రస్థానానికి చేరిన కంచి పట్టు, ఫ్యాన్సీ చీరలు, డ్రెస్ మెటీరియల్స్, బ్రాండెడ్ మెన్స్ వేర్, ఎత్నిక్ వేర్, కిడ్స్ వేర్‌ను పోటీ ధరలకు ఇక్కడ విక్రయిస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి పర్వదినానికి, వివాహ వేడుకలకు సరిపోయే వస్త్ర శ్రేణిని కొనుగోలు చేసేందుకు అతిపెద్ద షోరూం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎంపిక చేసిన కలెక్షన్లపై ఒకటి కొంటే ఒకటి ఫ్రీ, 50 శాతం వరకు ధర తగ్గింపుతో అందిస్తున్నట్లు తెలిపారు. ప్రారంభ ఆఫర్‌గా అన్ని రకాల సిల్క్ చీరల పైనా, గార్మెంట్స్‌పైనా కాస్ట్ టు కాస్ట్ విక్రయాలను ప్రకటించినట్లు పేర్కొన్నారు.

పరీక్షలు చేస్తున్న వైద్యులు

కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి -నాతవరం:విశాఖపట్నం శంకర్ పౌండేషన్ ఆసుపత్రి, అనకాపల్లి జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంలో మాకిరెడ్డి చంటిబాబు ఆధ్వర్యంలో గురువారం నాతవరం మండలం చెర్లోపాలెం రామాలయం వద్ద ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేవారు. ఈ శిబిరాన్ని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ప్రారంభించారు. ఈ శిబిరంలో కంటి వ్యాధిగ్రస్తులు హాజరై పరీక్షలు నిర్వహించుకున్నారు. అనంతరం అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి శిబిరాలు ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిపై ప్రణాళిక

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని పెద తీనార్ల పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం సర్పంచ్ మైలపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై గ్రామ సభ నిర్వహించారు. స్మశాన వాటిక అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి సమస్య తోపాటు, పలు అభివృద్ధి పనులపై చర్చించారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల పై ప్రణాళిక రూపొందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మెరుగు నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి మహేష్, విఆర్ఓ చిట్టిబాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సర్పంచ్

వంద రోజులు పని దినాలు కల్పించాలి

ప్రజాశక్తి -నక్కపల్లి:ఉపాధి హామీ పథకంలో కూలీలకు తప్పనిసరిగా 100 రోజులు పని దినాలు కల్పించాలని మండల ప్రత్యేక అధికారి పి ప్రసాద్, ఎంపీడీవో డి సీతారామరాజు విఆర్‌పిలకు సూచించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో ఉపాధి పనులపై సమీక్ష నిర్వహించారు. లేబర్ పెంచడం, 100 రోజులు పని దినాలు కల్పించడం, ఫారం పాండ్స్, గోకులం షెడ్లు ల నిర్మాణాలు, గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి పనులు తదితర అంశాలపై చర్చించారు. విఆర్‌పిలు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. గృహ నిర్మాణ పనులకు సంబంధించి లబ్ధిదారులకు పేమెంట్లు వేసేందుకు గాను పని వివరాలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఓ భాగ్యలత, ఈసీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి